





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 31, మే 2026 16 పేజీలు





### పుష్కర కాలంలో నదీ స్నానం, దేవతా దర్శనంతో

# మానసిక ప్రశాంతత, పుణ్యఫలం



కాళేశ్వరంలో వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు...

భీమనకట్టె మఠాధిపతి శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ ప్రత్యేక పూజలు...

భక్తులకు అనుగ్రహ భాషణం....

2లో

మహాదేవపూర్, మే 30, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణి సంగమ తీరంలో సరస్వతి నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి. ఈ పవిత్ర వేడుకల్లో భాగంగా కర్ణాటకకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక పీఠం భీమనకట్టె మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ శనివారం కాళేశ్వరాన్ని సందర్శించారు. పుష్కరాల ముగింపు పర్వది నాన్ని పురస్క రించుకుని స్వామీజీ త్రివేణి సంగమ తీరంలో శాస్త్రోక్తంగా పుష్కర స్నానాలు ఆచరించారు. సరస్వతి నదీ మాతకు ప్రత్యేక అర్ఘ్యప్రదానాలు, నదీ పూజలు నిర్వహించారు.






















## కాళేశ్వరంలో వైభవంగా

# సరస్వతి అంత్య పుష్కరాలు...

### భీమనకట్టె మఠాధిపతి శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ ప్రత్యేక పూజలు... భక్తులకు అనుగ్రహ భాషణం....

**మహాదేవపూర్, మే 30, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణి సంగమ తీరంలో సరస్వతి నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ పవిత్ర వేడుకల్లో భాగంగా కర్ణాటకకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక పీఠం భీమనకట్టె మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ శనివారం కాళేశ్వరాన్ని సందర్శించారు. పుష్కరాల ముగింపు పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామీజీ త్రివేణి సంగమ తీరంలో శాస్త్రోక్తంగా పుష్కర స్నానాలు ఆచరించారు. సరస్వతి నదీ మాతకు ప్రత్యేక అర్ఘ్యప్రదానాలు, నదీ పూజలు నిర్వహించారు. అనంతరం క్షేత్రంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని, శుభప్రదాయిని శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామీజీకి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో స్వామి వారికి శ్రీ రఘువరేంద్ర తీర్థ స్వామీజీ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు మరియు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు స్వామీజీ మంగళాశాసనాలు (ఆశీర్వాదాలు) అందజేశారు. పుష్కర కాలంలో నదీ స్నానం, దేవతా దర్శనం చేసుకోవడం వల్ల మానసిక ప్రశాంతత, పుణ్యఫలం లభిస్తుందని స్వామీజీ ఈ సందర్భంగా భక్తులకు ప్రబోధించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన పెద్ద సంఖ్యలో భక్తులు స్వామీజీని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సరస్వతి అంత్య పుష్కరాలలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి...

### జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
### పుష్కరాలకు పెరగనున్న భక్తుల రద్దీ..
### సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష...
### భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు...

**మహాదేవపూర్, మే 30, ప్రభాతవార్త** సరస్వతి అంత్య పుష్కరాలకు శని, సోమవారాల్లో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు చేసేందుకు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, త్రాగునీరు, పారిశుద్ధం, ఎండల నుండి రక్షణ చర్యలు తదితర అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వాహనాలు రద్దీ, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వాహనాలు క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా, దేవాలయంలో భక్తులు క్యూ పాటించుట, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి రాజ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎండ దృష్ట్యా భక్తులు తెల్లవారుజాము నుండే వచ్చే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధుల్లో అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.



# వరుస దొంగతనాలకు ..పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌జిల్లా నేరస్తుల అరెస్ట్.

## చోరీ సొత్తు స్వాధీనం..

**గీసుకొండ మే 30 ప్రభాతవార్త.**

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని గీసుకొండ పోలీస్ సిబ్బంది29052026 రోజున మధ్యాహ్నం 03:30 గంటల సమయంలో గీసుగొండ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. జి. అనిల్ కుమార్ సిబ్బందితో కలిసి కోనాయమాకుల ఎస్ఆర్ఎస్పీ కెనాల్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, గీసుగొండ మండలంలోని రాంపూర్, ఎలుకుర్తి, శాయంపేట, గొర్రెకుంట గ్రామాల పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ బావులు, ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్ద ఉన్న పంపు మోటర్లు, ఇనుప సామగ్రి, ఒక మోటార్ సైకిల్‌ను గత పది రోజులుగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు.అరెస్టు చేసిన నిందితులు ఎ1: సూర రవి.. తండ్రి యాదగిరి 35 సం: కులం వడ్డెర, వృత్తి కూలీ, నివాసం: వడ్డెర కాలని కరీంనగర్... ఎ2: ఎం.డి. ఇమ్రాన్ (అలియాస్ ఇమామ్), తండ్రి శంషాద్దీన్, 33 సం: కూలీ,



నివాసం: సుక్కమ్మ బజార్, మహబూబాబాద్...నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ 3 హెచ్‌పి మోటర్లు - 02 నగదు - రూ. 9,000/ మోటార్ వాల్వ్ - 01 సెంట్రింగ్ ఐరన్ పైపులు - 08 బకెట్లు - 02 ఐరన్ రాడ్లు - 02 రాతెండు బిందెలు - 02వీటి విలువ సుమారు రూ. 35,000/ పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు ఎ1 సూర రవి పై కరీంనగర్, కేశవపట్నం, బోయినపల్లి, మానకొండూరు, మిల్స్ కాలని ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 24 దొంగతన కేసులు.. నమోదై ఉన్నాయి.నిందితుడు ఎ2 ఎం.డి. ఇమ్రాన్ అలియాస్ ఇమామ్ పై వరంగల్ మిల్స్ కాలనీ, నర్సంపేట, ఖానాపూర్, మహబూబాబాద్, కాగజ్‌నగర్ గీసుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 09 దొంగతన కేసులు.. నమోదై ఉన్నాయి.అదేవిధంగా, ఇద్దరు నిందితులపై సస్పెక్ట్ షీట్లు కూడా కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను గుర్తించి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసిన గీసుగొండ పోలీస్ సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. విశ్వేశ్వర్ అభినందించారు.

# కడియం శ్రీహరిని విమర్శిస్తే ఖబర్దార్

## - గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు

**రఘునాథపల్లి, మే 30 ప్రభాతవార్త :**



దేవాదుల ప్రాజెక్టు సృష్టికర్తగా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే బీజేపీ నాయకుల్లారా ఖబర్దార్‌అని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ లింగాలజగదీశ్ చంద్రారెడ్డి హెచ్చరించారు. శనివారం రఘునాథపల్లి మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ నుంచి ఎనిమిదిమంది ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నప్పటికీ రైతులకు మద్దతుధరల విషయంలో కేంద్రప్రభుత్వం స్పష్టమైనహామీ ఇవ్వడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటుధర, మద్దతుధర ప్రకటించి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఏకైకరాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోళ్లరవి గౌడ్, ప్రధాన కార్యదర్శి కావటి భానుక్రర్ యాదవ్, నాయకులు వెకల నరేందర్, వరలక్ష్మి, గాదె మహేందర్‌రెడ్డి. నామాల బుచ్చయ్య, గుగులోతు కొమురెల్లి, లోనే శ్రావణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కడారి రవి, కడారి మహేందర్, యండీ ఇబ్రహీం, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్లు డ్యాగల రాజశేఖర్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వ్యతిరేకదినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త :**

ప్రపంచ పొగాకు వ్యతిరేకదినోత్సవం ఈనెల 31సందర్భంగా జనగామ జిల్లాలో పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగంవల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐడీఓసీ నుంచి బస్టాండ్ క్రాస్‌రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రపంచ పొగాకు వ్యతిరేకదినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.మల్లిఖార్జున్‌రావు, జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, విద్యాశాఖ ప్రతినిధి గౌసియాబేగం, ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ పొగాకు, పొగాకు ఉత్పత్తులవినియోగం



ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తుల వ్యాధులు, నోటి సంబంధిత వ్యాధులు అకాల మరణాలకు ప్రధాన కారణమవుతుందని తెలిపారు. యువతతోపాటు అన్నివర్గాల ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు రహిత సమాజ నిర్మాణంకోసం



ఆరోగ్యశాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు, చట్టం అమలు చర్యలు చేపడుతుందని తెలిపారు.ర్యాలీలో ప్రోగ్రామ్ అధికారులు డా.ఆర్.సుధీర్, డా.ఎల్.అశోక్ కుమార్, డా.కమల్‌హసన్, యూపీహెచ్‌సీ, బీడీకే వైద్యాధికారులు, ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, కళాజాత బృందసభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానం వేలం ప్రకటన

**బచ్చన్నపేట, మే 30 ప్రభాతవార్త :**

శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవాలయానికి చెందిన వివిధ ఆదాయవనరుల నిర్వహణకోసం బహిరంగవేలం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ తెలిపారు. దేవస్థానం ప్రాంగణంలో జూన్ 3న ఉదయం 12గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు నిర్ణీత డిపాజిట్ మొత్తాన్ని చెల్లించి హాజరుకావాలని సూచించారు. వేలానికివచ్చే అంశాలు కొబ్బరి, పూజాసామగ్రి విక్రయహక్కు - ధరావత్తు రూ.2లక్షలు లడ్డూ, పులిహోర ప్రసాదాల తయారీ, విక్రయహక్కు - ధరావత్తు రూ.50వేలు తలనీలాల (ముడి జుట్టు) సేకరణ హక్కు - ధరావత్తు రూ.1.50లక్షలు వాహనాల పార్కింగ్ నిర్వహణ హక్కు - ధరావత్తు రూ.50వేలు ప్రతీఅంశానికి రూ.1,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు. దేవస్థానం నిబంధనల ప్రకారం అత్యధిక ధర పలికిన వారికి హక్కులు కేటాయించబడతాయని, వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. వేలం ద్వారా పొందిన హక్కులు 2026-27 కాలానికి వర్తిస్తాయని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు గుర్తింపు పత్రాలతో హాజరుకావాలని, పూర్తి వివరాల కోసం దేవస్థానం కార్యాలయాన్ని సంప్రదించాలని దేవస్థానం అధికారులు కోరారు.

# నేరాలు-దారుణాలు

## పెళ్ళికి నిరాకరిస్తున్నాడని యువతి ఆత్మహత్యాయత్నం

**నర్సింహులపేట,మే30 ప్రభాతవార్త**

పెళ్లికి నిరాకరిస్తున్నాడని మనస్థాపం చెందిన ఓ యువతి చీమల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని మూడుతండాలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని లోక్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడుతండాకు చెందిన ఓ యువతి గత కొన్ని రోజులుగా అదే తండాకు చెందిన ఓ యువకుడు ఇద్దరూ కలిసి ప్రేమించుకుంటున్నారు.ఇటీవల కాలంలో పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చిన యువకుడు కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటాననడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి విషయాన్ని ఎస్సై వెంకన్నకు వివరిస్తుంది.ఎస్సై మా విషయంలో యువకుడిని మందలించడం లేదంటూ పట్టించుకోకుండా ఉంటున్నాడని ఇంటికి వెళ్లిన ఆ యువతి మనస్థాపన చెంది చీమల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడగా వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ విషయమై స్థానిక ఎస్ఐ వెంకన్నను ఆంధ్రప్రభ వివరణ కోరగా.. అలాంటిదేమీ లేదని ఆ యువతిని దరఖాస్తు రూపకంగా కోరగా ఇవ్వకుండా యువకుడితో వెంటనే తనకు పెళ్లి జరిపించాలని కోరిందన్నారు.పెళ్లి పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకుంటే బాగుంటుందని సూచించినట్లు ఆయన వివరించారు.అంతే తప్ప వివిధ ఆరోపణలు వస్తున్న దాంట్లో వాస్తవం లేదంటూ ఆయన తెలిపారు.

## శ్రీరామగిరిలో వడదెబ్బతో వ్యక్తి మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు

**నెల్లికుదురు మే 30 ప్రభాతవార్త :**



మండలం లోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన చదల ధర్మయ్య వడదెబ్బ కారణంగా మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. ఇటీవల జిల్లాలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలుల ప్రభావాన్ని తట్టుకోలేక ధర్మయ్య అనారోగ్యానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొద్ది రోజులుగా ఇంటి వద్దనే ఉంటున్న ధర్మయ్య శుక్రవారం తీవ్ర ఎండవేడిమి, వడగాలుల ప్రభావంతో ఒక్కసారిగా అస్వస్థతకు గురై వాంతులు చేసుకున్నారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక వైద్యులను సంప్రదించగా ప్రాథమిక చికిత్స అందించారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవడంతో శనివారం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం ఇంట్లో మంచంపై అపస్మారక స్థితిలో కనిపించడంతో వెంటనే స్థానిక వైద్యుడిని పిలిపించి పరీక్షించగా అప్పటికే ధర్మయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ధర్మయ్య మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కుటుంబ పోషణ భారం ఆయనపైనే ఉండటంతో ప్రస్తుతం కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడిందని బంధువులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.






# బాధితులకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ భరోసా...

**బస్వాపూర్, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో పర్యటన..**

**లస్మయ్య చిత్రపటానికి నివాళి,**

**రోడ్డు ప్రమాద బాధితుడు సమ్మయ్యకు పరామర్శ...**



**కాటారం, మే 30, ప్రభాతవార్త** కాటారం మండలంలోని పలు గ్రామాల్లో మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పుట్ట మధూకర్ విస్తృతంగా పర్యటించారు. బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి వారికి కొండంత అండగా నిలిచారు. కాటారం మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన జెల్ల లస్మయ్య ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పుట్ట మధూకర్ శనివారం బస్వాపూర్ గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన లస్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. లస్మయ్య మరణం బాధాకరం, వారి కుటుంబానికి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుంది అని ఆయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దువ్వాసి సమ్మయ్య ఇటీవల జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన ఇంట్లోనే ఉంటూ కోలుకుంటున్నారు. ఈ క్రమంలో పుట్ట మధూకర్ సమ్మయ్య నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూస్తామని, అధైర్యపడకూడదని సమ్మయ్యకు ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో పుట్ట మధూకర్ వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, నరివేద్ది శ్రీనివాస్, టీవీ రమణ, రాజమోళి, బాలరాజు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటారంలో ఘనంగా మహిళా వారోత్సవాలు

**ఉల్లాస్ బెస్ట్ లర్నర్స్ కళ, భాగ్యలక్ష్మీలకు ఘన సన్మానం**




**కాటారం, మే 30, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం జీవనజ్యోతి మండల సమాఖ్య (సెర్ప్) ఆధ్వర్యం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్స వాలు అత్యంత వైభవంగా జరిగాయి. మండల సమాఖ్య అధ్యక్షురాలు ఫర్జానా నాయకత్వంలో మహిళలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ప్రవేశపెట్టిన వివిధ రకాల సంక్షేమ పథకాలు, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతపై ర్యాలీ ద్వారా స్థానిక మహిళలకు విస్తృత అవగాహన కల్పించారు. అమ్మకు అక్షర మాల ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గతంలో వివిధ కారణాల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి, తిరిగి ఉల్లాస్ ద్వారా అక్షరాస్యత వైపు అడుగులు వేసిన మహిళలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. చదువుపై మక్కువతో మళ్లీ పుస్తకాలు పట్టి, విజయవంతంగా పరీక్షలు రాసిన మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలను బెస్ట్ లర్నర్లా గుర్తించారు. గారేపల్లి గ్రామానికి చెందిన బండెల కళ, ఆదివారంపేట గ్రామానికి చెందిన దానం భాగ్యలక్ష్మిలను మండల సమాఖ్య ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి, వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సెర్ప్ ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి అందిస్తున్న వివిధ రకాల రుణాలు, జీవనోపాధి కార్యక్రమాల గురించి మండల సమాఖ్య ఆఫీస్ బేరర్లు మరియు సిబ్బంది హాజరైన సభ్యులందరికీ సుదీర్ఘంగా వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అద్భుతమైన కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం రవీందర్, సీసీలు, మండల సమాఖ్య అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ మరియు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# కాటారం మండలంలో జిన్నింగ్, కాటన్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

**మీనాక్షి కాటన్ మిల్లులో హమాలీల సంఖ్యను పెంచాలని సూచన**



**కాటారం, మే 30, ప్రభాతవార్త** కాటారం మండల కేంద్రంలోని రుద్ర జిన్నింగ్ మిల్లు, మీనాక్షి కాటన్ మిల్లులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులలో జరుగుతున్న ధాన్యం/పత్తి అన్‌లోడింగ్ ప్రక్రియను, దానికి సంబంధించిన రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా రుద్ర జిన్నింగ్ మిల్లును సందర్శించిన కలెక్టర్.. ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించిన రికార్డులను తనిఖీ చేశారు. గత వారం రోజుల్లో మొత్తం 66 లారీల ద్వారా వచ్చిన 50,523 బస్తాల లోడ్‌ను అన్‌లోడ్ చేసినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మిల్లుకు వస్తున్న లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మీనాక్షి కాటన్ మిల్లును కలెక్టర్ పరిశీలించారు. ఈ మిల్లులో ఇప్పటివరకు 16 లారీల ద్వారా వచ్చిన 11,500 బస్తాలను అన్‌లోడ్ చేసినట్లు అధికారులు వివరించారు. ఇక్కడ అన్‌లోడింగ్ వేగం పుంజుకోవాల్సి ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మిల్లులో హమాలీల (లోడింగ్/అన్‌లోడింగ్ కార్మికులు) సంఖ్యను తక్షణమే పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతిరోజూ కనీసం 20 లారీల అన్‌లోడింగ్ పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ పడాల అశోక్ కుమార్ , డీసీఎస్ఓ, కాతారం ఆర్డీఓ దొనగంటి రవీందర్ , డీఎం మరియు కాటారం తహశీల్దార్ ఎ. నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాసాని మాన్వి నూతన వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న పుట్ట మధూకర్

**మహదేవ్‌పూర్, మే 30, ప్రభాతవార్త**



మహదేవ్‌పూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో బాసాని శైలజ అశోక్ దంపతుల కుమార్తె మాన్వి నూతన వస్త్రాలంకరణ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు బాసాని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్ట మధూకర్ వేడుకలో పాల్గొని, చిన్నారి మాన్విని దీవించి ప్రత్యేకంగా నూతన వస్త్రాలను అందజేశారు. బాలిక భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధి రోహించా లని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గం మహిళా ఇంచార్జ్ కేదారి గీత, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, బాసాని కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక తెలంగాణ అమరవీరుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ కాటారంలో వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ జూన్ 2న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముగింపు సదస్సు...**



**కాటారం, మే 30, ప్రభాతవార్త** తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్ ) ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రజాస్వామిక తెలంగాణ అమరవీరుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ పిలుపునిచ్చారు. శనివారం కాటారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ...మే 26న జరిగిన బెల్లి లలితక్క వర్ధంతి నుండి జూన్ 2న వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వరకు ప్రజాస్వామిక తెలంగాణ అమరుల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల ముగింపు సదస్సును జూన్ 2వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, దొడ్డి కొమురయ్య హాలు నందు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సుకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, జిల్లా ఉపాధ్యక్షురాలు కుడిమేత సరస్వతి, కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు అయితే బాపు, జిల్లా నాయకుడు దారకొండ సూర్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం ఎస్ఐపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు...!

**15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీకి ఆదేశం...**

**దళిత యువకుడిపై దాడి కేసులో రంగంలోకి దిగిన ఎన్‌సీఎస్‌సీ...**

**కాటారం, మే 30, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో తీవ్ర కలకలం రేపిన దళిత యువకుడిపై దాడి ఘటన ఇప్పుడు జాతీయ స్థాయికి చేరింది. కాటారం సబ్ ఇన్‌స్పెక్టర్ తనపై దారుణంగా దాడికి పాల్పడ్డారంటూ స్థానిక దళిత కుటుంబానికి చెందిన రామిల్ల రాజు అనే బాధితుడు భారత ప్రభుత్వ జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ను ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన కమిషన్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితుడు రామిల్ల రాజు ఇచ్చిన ఫిర్యాదును జాతీయ ఎస్సీ కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, తీసుకున్న చర్యలపై పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ)ను కమిషన్ ఆదేశించింది. ఈ నోటీసు అందిన 15 రోజుల్లోగా సమగ్ర నివేదికను తమకు అందజేయాలని ఎన్‌సీఎస్‌సీ స్పష్టం చేసింది. చట్టాన్ని రక్షించాల్సిన పోలీస్ అధికారి, దళిత వర్గానికి చెందిన తనపై అధికార బలంతో అకారణంగా దాడి చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా న్యాయం జరగకపోవడంతోనే తాను జాతీయ కమిషన్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి బాధ్యుడైన సబ్ ఇన్‌స్పెక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని రాజు డిమాండ్ చేశారు. ఎస్సీ కమిషన్ నోటీసుల నేపథ్యంలో పోలీస్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోబోతుందనేది ఇప్పుడు స్థానికంగా సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

## టీజీ ఎడ్‌సెట్ -2026 ఫలితాలు విడుదల




ఎడ్యుకేషన్ కేయూ, మే 30 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఎడ్‌సెట్ - 2026 ఫలితాలను హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలిలో శనివారం విడుదల చేశారు. 35వేల 600ల అప్లికేషన్లు వచ్చాయని, 29,342మంది కంప్యూటర్ బేసిక్ టెస్ట్‌కు హాజరయ్యారని, 28,448మంది క్వాలిఫై అయ్యారన్నారు. 96.95శాతంఅభ్యర్థులు అర్హత సాధించారని టిజి ఎడ్‌సెట్- 2026 కన్వీనర్ కాకతీయ యూనివర్సిటీ భౌతికశాస్త్ర ఆచార్యులు ఆచార్య బైరు వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఆచార్య పురుషోత్తం, ఆచార్య ఎస్.కె.మహబూబ్, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్, వెంకటేష్, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్తని ఎందుకు విస్మరించారు

## -ప్రజావేదిక రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు

ఎడ్యుకేషన్ కేయూ, మే 30 ప్రభాతవార్త :



సమైక్య ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్.టి.రామారావు విగ్రహాన్ని హైదరాబాద్ అమీర్‌పేట్ మైత్రివనంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయటాన్ని తప్పుపట్టలేం కానీ మూడుదశల తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తన జీవితాంతం తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం కోసం రాజకీయాలకి అతీతంగా పోరాటంచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండపై ప్రతిష్టించాలని తెలంగాణ ప్రజలవిజ్ఞప్తిని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంకానీ ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రజావేదిక రాష్ట్రఛైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రశ్నించారు. జయశంకర్ సార్ చేసిన పోరాటానికి సమున్నత గౌరవందక్కే విధంగా ట్యాంక్‌బండపై సార్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని లేఖద్వారా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి డాక్టర్ శేషు విజ్ఞప్తి చేశారు. జూన్ 21 జయశంకర్‌సార్ వర్ధంతి నాటికి ట్యాంక్‌బండపై జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరిస్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణరాష్ట్రం ఏర్పాటైన ఈ పుష్కరకాలంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కి దక్కాల్సిన గౌరవం దక్కలేదనే అసంతృప్తి తెలంగాణ ప్రజలలో నెలకొని ఉన్నదని అభిప్రాయం వ్యక్తంచేశారు.

## కోర్టు వాయిదాలకు గైర్హాజరు నలుగురు

## నిందితుల అరెస్ట్, జైలుకు తరలింపు

భీమదేవరపల్లి:మే 30 (ప్రభాత వార్త)

కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ,సకాలంలో వాయిదాలకు హాజరుకాని నలుగురు నిందితులను అరెస్ట్ చేసి హుజురాబాద్ జైలుకు తరలించినట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.గతంలో నమోదైన వివిధ కేసులకు సంబంధించి కోర్టు వాయిదాలు ఉన్నప్పటికీ,నిందితులు న్యాయస్థానం ముందు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహించారు.గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రవీందర్, వేల్పుల వెంకటేష్,చల్లూరి భాస్కర్,అలాగే కొప్పూర్ గ్రామానికి చెందిన గద్ద రామరాజు కోర్టు వాయిదాలకు హాజరుకాలేదు. నిందితుల గైర్హాజరీని తీవ్రంగా పరిగణించిన న్యాయమూర్తి, వారిపై నాన్‌బైలబుల్ వారెంట్లు జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ ఆదేశాల మేరకు ముల్కనూర్ పోలీసులు శనివారం నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని హుజురాబాద్ జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ

వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్నవారు,ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ తమకు కేటాయించిన కోర్టు వాయిదా తేదీల్లో తప్పనిసరిగా, సరైన సమయానికి న్యాయస్థానం ముందు హాజరుకావాలని కోరారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి



నర్మెట, మే 30 ప్రభాతవార్త :

గర్భకోశవ్యాధుల నివారణ వ్యాక్సిన్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని గ్రామసంఘాల భవనాల నిర్మాణం పనులు జూన్ మొదటివారంలోగా ప్రారంభించాలని జాతీయ కుటుంబం భద్రత పథకంలో అర్హులైన వారిపేర్లు ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్య, ఆరోగ్య, ఉపాధిహామీ, ఐకెపి, ఆర్ అండ్ బి మిషన్, భగీరథ, పిడిఎస్, పిఆర్ శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, ఆకుల వెంకట మల్లికార్జున్, ఎంఈఓ మాడిపల్లి ఐలయ్య, జూనియర్ అసిస్టెంట్ రవి చందర్, ఏపీఎం ప్రమీల, ఏపీఓ రమాదేవి, సర్పంచులు గోపగోని శ్రీధర్‌గౌడ్, డాక్టర్ పగిడిపాటి రాజు, చెవులకుమార్, బానోత్ బాలాజీ, భూక్య శంకర్‌నాయక్, లింగాలహైమా, పండుగజ్యోతి, బొలగాని రేఖ, బిరెడ్డి చిన్నపరెడ్డి, మోడ్ మోనిక, మహేందర్, మాలోత్ బుజ్జి, రమేష్, ఆయాశాఖల అధికారులు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



నర్మెట, మే 30 ప్రభాతవార్త :

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించి అన్నిరంగాలలో రాణించాలని ఎంపీడీవో కావ్యశ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి వేదికలో భాగంగా మహిళావారోత్సవాల సందర్భంగా శనివారం మండలకేంద్రంలో ర్యాలీనిర్వహించి చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే సమాజం పురోగతిని సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి గోపగోని శ్రీధర్ గౌడ్ ఎంఈఓ మడిపల్లి ఐలయ్య మండల సమాఖ్య అధ్యక్షురాలు మమతా కోశాధికారి శ్వేతారాణి ఏపీఎం ప్రమీ ల ఏపీవో బిరుకూరి రమాదేవి సీసీలు మహేందర్ శంకరయ్య కనకరాజు ఉమారాణి శ్రీనివాస్ వివో సంఘాలు తదితరులు పాల్గొన్నారు

## సకాలంలో ధాన్యం తరలించాలి



రఘునాథపల్లి, మే 30 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యాన్ని త్వరితగతిన తరలించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లాగ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచనల మేరకు శనివారం రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, సీఐ, ఎస్ఐ, ఐకేపీ అధికారులు. లారీ కాంట్రాక్టర్లతో రాంబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోఉన్న ధాన్యంనిల్వలు, తరలింపు, ప్రక్రియ. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కొనుగోళ్లను వారం రోజుల్లో పూర్తి చేయాలని మారుజోడు రాంబాబు అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రాజేష్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నరేష్, ఐకేపీ ఏపీఎం, సీసీలు ఎల్లాస్వామి, సరోజన, లారీ కాంట్రాక్టర్లు, నాయకులు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, కోళ్ల రవిగౌడ్, నామాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## 50శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు

బచ్చన్నపేట, మే 30 ప్రభాతవార్త :




బచ్చన్నపేట మండలంలోని రైతులకు 400బ్యాగుల (120 క్వింటాళ్లు) జీలుగ విత్తనాలు 50శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయశాఖ మండల అధికారి విద్యాకర్ రెడ్డి తెలిపారు. భూసారాన్ని పెంచేందుకు రైతులు జీలుగ విత్తనాలను పొలాల్లో విత్తుకోవాలని సూచించారు. 30కిలోల బస్తాధర రూ.2,452.50గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులనుంచి పర్మిట్ తీసుకుని, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు ప్రతులతో డీలర్‌వద్ద ఆన్‌లైన్ నమోదు అనంతరం విత్తనాలు పొందవచ్చన్నారు. వరికొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవి కుళ్లిపోయి సేంద్రియ ఎరువుగా మారుతాయని పేర్కొన్నారు. వరి కొయ్యలు కాల్చిన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే వానాకాలం ఎరువుల సరఫరా దృష్ట్యా ఫర్టిలైజర్ బుకింగ్‌యాప్‌లో మొబైల్ నంబర్లు నమోదు చేయించుకోవాలని, లేకపోతే ఎరువుల బుకింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.

## నారా భువనేశ్వరిని కలిసిన

## అల్లాదుర్గం వెంకటేశ్వర్లు



బచ్చన్నపేట, మే 30 ప్రభాతవార్త :

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన ఎన్టీఆర్ 103వ జయంతి, మహానాడు కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు, బచ్చన్నపేటకు చెందిన అల్లాదుర్గం వెంకటేశ్వర్లు నారా భువనేశ్వరిని కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, బీసీ,ఎస్సీసెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితుడి కుటుంబానికి ఆర్థికసాయం

బచ్చన్నపేట, మే 30 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామస ర్పంచ్ మల్ల య్య కుమా రుడు నల్ల వెంకటేష్ ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మృతుని కుటుంబాన్ని మాజీ సర్పంచ్‌లఫోరం మండలఅధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి శనివారం పరామర్శించారు.వెంకటేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యువకుడి అకాల మరణం ఆకుటుంబానికి తీరనిలోటని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, వారికి తక్షణ సాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# కిశోర బాలికల సాధికారతకు స్నేహ సంఘాల అవగాహన సదస్సు

### ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమం



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే30** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో కిశోర బాలికల సంఘాల నాయకులకు జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. స్నేహ సంఘాల నాయకులు, సభ్యులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమానికి డీఆర్డీవో డీఆర్డీవో కే. చంద్రశేఖర్, అదనపు డీఆర్డీవో గొట్టే శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ప్రేమలత, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, లీగల్ సర్వీసెస్ ప్రతినిధి మహేందర్, మహిళా సాధికారత విభాగం అధికారి రమాదేవి, షీ టీం ఎస్సై మోనికతో పాటు డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు హాజరయ్యారు.స్నేహ (సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్‌మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడోలసెంట్స్) కార్యక్రమం ప్రాధాన్యతను వివరిస్తూ అధికారులు బాలికల అభివృద్ధి, భద్రత, ఆరోగ్యం, విద్య, నాయకత్వ లక్షణాల పెంపుపై అవగాహన కల్పించారు.13 అంశాలపై ప్రత్యేక అవగాహస్నేహ సమ్మర్ క్యాలెండర్-2026లో భాగంగా మే 2 నుంచి జూన్ 10 వరకు నిర్వహించే 13 ప్రధాన అంశాలపై సదస్సులో చర్చించారు. రక్తహీనత నివారణ, బాలికల ఆరోగ్య సమస్యలు, సురక్షిత గ్రామాల నిర్మాణం, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక నిర్వహణ, క్రీడలు, యోగా, విద్య ప్రాధాన్యత, కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్‌ఫోన్ వినియోగం, సైబర్ భద్రత, స్వతంత్ర ప్రయాణ అవకాశాలు, 18 ఏళ్లు నిండిన బాలికలకు సైకిల్ శిక్షణ, తల్లిదండ్రులకు కృతజ్ఞత కార్యక్రమాలు, బాల్య వివాహాల నిరోధం, బాలికల భద్రత వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు.ఖల సేవలపై అవగాహజిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి విద్యాభివృద్ధి, ఉన్నత విద్య అవకాశాలు, కెరీర్ ఎంపికలు, నైపుణ్యాభివృద్ధిపై మార్గనిర్దేశం చేశారు. షీ టీం ఎస్సై మోనిక బాలికల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కల్పించారు. ప్రతిభావంతులకు సన్మానం స్నేహ సంఘాల కార్యకలాపాల్లో విశేష ప్రతిభ కనబరిచిన నాయకులను సన్మానించారు. ఉల్లాస్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శిక్షకులు, వాలంటీర్లు, పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులను డీఆర్డీవో చంద్రశేఖర్ ఘనంగా అభినందించి సత్కరించారు.ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్సదస్సులో భాగంగా నిర్వహించిన మాక్ పార్లమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్నేహ సంఘాల నాయకులు అడిగిన ప్రశ్నలకు జిల్లా అధికారులు సమాధానాలు ఇస్తూ బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య అవగాహన పెంపొందేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సు కిశోర బాలికల సాధికారతకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

---

# పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన సన్మానం

### సేవలను కొనియాడిన ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకాన్





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 30:** ములుగు జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకాన్ ఐపీఎస్ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించిన ఎస్ఐ జంపయ్య, సీసీఎస్‌లో విధులు నిర్వహించిన ఏఎస్ఐ యాదగిరిల సేవలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు శాఖలో అంకితభావంతో విధులు నిర్వహించి సహచరుల మన్ననలు పొందిన వీరు తమ సేవా కాలంలో శాఖకు విశేష సేవలందించారని కొనియాడారు.ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తారని అన్నారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో కూడా కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి విధులు నిర్వహించడం పోలీసు ఉద్యోగం ప్రత్యేకత అని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగ బాధ్యతలకు మాత్రమే నని, వ్యక్తిత్వానికి కాదని తెలిపారు.పదవీ విరమణ పొందిన సిబ్బంది సేవలను శాఖ ఎప్పటికీ మరవదని, భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా పోలీసు కుటుంబ సభ్యులుగానే తమను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ఇకపై కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆయురా రోగ్యాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, ములుగు సీఐ సురేష్, ఆర్ఐలు స్వామి, వెంకటనారాయణ, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

---

# న్యాయ కళాశాల కోసం పోరుబాట

### భద్రాచలం కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్.

### 100 రోజుల దండయాత్రకు సిద్ధం

### : జీఎస్పీ నేత సోంది వీరయ్య.

వెంకటాపురం ప్రభాత వార్త, మే 30: భద్రాచలం కేంద్రంగా ఆదివాసీల కోసం ప్రత్యేక న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గొండ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్పీ) ఆధ్వర్యంలో వెంకటాపురం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జీఎస్పీ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య తహసీల్దార్‌తో సమావేశమై న్యాయ కళాశాల అవసరాన్ని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదో షెడ్యూల్ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. కళాశాల సాధన కోసం అవసరమైతే 100 రోజుల దండయాత్ర చేపడతామని ప్రకటించారు. ఈ ఉద్యమానికి ఆదివాసీలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఆదివాసీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో న్యాయ కళాశాల ఏర్పాటుపై తీర్మానం చేయాలని కోరారు. భద్రాచలానికి న్యాయ కళాశాల రాకపోతే అది ఆదివాసీ సమాజానికి తీరని అన్యాయంగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ పోరాటాల ఫలితంగానే భద్రాచలంలో డిగ్రీ, బీఈడీ కళాశాలల ఏర్పాటుకు మార్గం సుగమమైందని గుర్తు చేశారు. జీవో నంబర్-3 అమలుతో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఆదివాసీ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు.వంద రోజుల దండయాత్ర ద్వారా న్యాయ కళాశాల సాధించడమే లక్ష్యమని, ఈ న్యాయపోరాటానికి ఆదివాసీ ప్రజాప్రతినిధులు, యువత, ప్రజాసంఘాలు అండగా నిలవాలని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు అటవీ ఉత్పత్తులపై పూర్తి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జీఎస్పీ కార్యదర్శి పూనెం సాయి, పూనెం మునేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



---

ములుగు వార్త

# కంకాలవాగు వద్ద గంజాయి పట్టివేత

### ఐదుగురు అరెస్ట్.. ఒకరు పరార్



**వెంకటాపురం ప్రభాత వార్త మే30:** వెంకటాపురం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో నిర్వహించిన తనిఖీల్లో 3.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం భద్రాచలం నుంచి హైదరాబాద్ వైపు గంజాయిని తరలిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ తిరుపతిరావు సిబ్బంది, క్లూస్ టీం, పంచులతో కలిసి వెంకటాపురం మండలం వాజేడు రహదారిలోని కంకాలవాగు సమీపంలో నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో చర్ల వైపు నుంచి వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు అనుమానంతో ఆపేందుకు ప్రయత్నించగా, ఒక వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తి పోలీసులను గమనించి సమీపంలోని పామాయిల్ తోటలోకి పారిపోయాడు. అప్రమత్తమైన పోలీసులు రెండు వాహనాలపై ఉన్న మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు అంగీకరించినట్లు తెలిపారు.పంచుల సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో వారి వద్ద నుంచి 3.5 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.1.75 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పట్టుబడిన వారి వివరాలు వంగ భరత్ సాయి (24), మైలారం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లా,బొడ్డు నితిన్ (24), కొత్తవాడ, ఆటోనగర్, వరంగల్,ఎల్లబోయిన సన్నీ (22), కొత్తవాడ, ఆటోనగర్, వరంగల్,పొట్లూరి వేదపాణి అలియాస్ సంతోష్ (19), చల్వాయి గ్రామం, గోవిందరావుపేట మండలం, ములుగు జిల్లా .. కొండగొర్ల కొమురయ్య (23), ఉప్పేడు వీరాపురం గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా. పోలీసులను గమనించి పరారైన వ్యక్తి సచిన్ ఆర్యన్‌గా గుర్తించారు. అతను హైదరాబాద్‌లోని లింగంపల్లి ప్రాంతానికి చెందినవాడని, ఒడిశాలోని ఆదం అలియాస్ గోపాల్ వద్ద నుంచి గంజాయిని తీసుకువస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.గంజాయి సమాచారం తెలపండి: సీఐగంజాయి కొనుగోలు, విక్రయం, రవాణా లేదా వినియోగం చట్టరీత్యా నేరమని వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### మంత్రిసీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త ::** మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్రపటాలకు సాలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన డైరెక్ట్ ఫండ్ ట్రాన్స్ఫర్ టు పంచాయతీస్(జనరల్ ఫండ్) ఇంతకుముందు గ్రామపంచాయతీ నిధులు ఎస్టివో ద్వారా తీసుకుని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు,ఇప్పుడు జనరల్ ఫండ్ లను నేరుగా గ్రామపంచాయతీ అకౌంట్ లలో వేస్తూ కార్యదర్శి,సర్పంచ్,ఉప సర్పంచ్ లకు డైరెక్ట్ చెక్ ద్వారా తీసుకుని,అభివృద్ధి పనులకు ఆటంకం జరుగకుండా నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ భగవాన్ రెడ్డి తెలిపారు. ,వెంకటాపూర్(రామప్ప)మండల కేంద్రంలో అన్ని గ్రామాల సర్పంచ్ ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, మంత్రివర్యులుసీతక్క గార్ల చిత్రపటాలకు అంగరంగ వైభవంగా పాలాభిషేకం చేసారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్బండి.శ్రీనివాస్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుమారం.సుమన్ రెడ్డి,వీళ్ళే జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి. కోటి సీనియర్ నాయకులు, జిల్లామండల నాయకులు,యూత్, మహిళా తదితర నాయకులు పాల్గొన్నారు

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త మే:** మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు కాదని, ఆరోగ్యరీత్యా విరమణ మాత్రమేనని జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మామిడాల ప్రకాష్ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 61 సంవత్సరాల వయస్సు పూర్తైన అనంతరం జిల్లా స్థాయి అధికారి నుంచి అటెండర్ వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ పొందాల్సి ఉంటుందని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.గతంతో పోలిస్తే ప్రస్తుతం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వివిధ సంక్షేమ, ఆర్థిక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విధులు నిర్వహించే క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అదే ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన గౌరవం, సంతృప్తిని అందిస్తుందని అన్నారు.అత్యుత్తమ సేవల ద్వారానే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగంలో చూపే అంకితభావం, నిబద్ధతే ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని చెప్పారు. ప్రతి ఉద్యోగి కష్టపడి, ఇష్టపడి బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు.పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం మరియు ఐశ్వర్యం జీవితంలో అత్యంత ముఖ్యమైనవని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందుతున్న మామిడాల ప్రకాష్ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## వెంకటాపురం మండలానికి రెండు పూర్వ ప్రాథమిక పాఠశాల మంజూరు

**మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ**



**వెంకటాపురం ప్రభాతవార్త** వెంకటాపురం మండలానికి 2006 2007 విద్యా సంవత్సరానికి రెండు పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటాపురం , పాత్రాపురం గ్రామాలలో ఈ పాఠశాలలు మంజూరి అయినట్లు తెలియజేశారు. మూడు సంవత్సరాలు నాలుగు సంవత్సరాలు నిండిన విద్యార్థినులు ఈ పాఠశాలలో విద్య అభ్యసించవచ్చని తెలిపారు. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఆయా గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలల పరిధిలోని నిర్వహణ ఉంటుందని అన్నారు. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో మంజూరు పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఇప్పటికే బెస్త గూడెం ఏదిరా గ్రామాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో కూడా నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులు అందుబాటులోకి వస్తున్నాయని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలిపారు.

# పుడమికి నిప్పు పెడితే... చట్టం చుట్టేస్తుంది!

**ఇక ఉపేక్ష లేదు.. డ్రోన్ నిఘాతో పస్రా పోలీసుల ఉక్కుపాదం**

**రైతుకు రైతే శత్రువు.. ఆరు ఎకరాల పామ్ ఆయిల్ సాగు బుగ్గి**

**పసర సి. ఐ., ఎస్.ఐ. మండల రైతులకు రెండవసారి హెచ్చరిక**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** వరి కొయ్యలకు నిప్పు పెట్టే రైతులపై పస్రా పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. “పుడమికి నిప్పు పెడితే చట్టం చుట్టేస్తుంది. ఇక ఉపేక్షించేది లేదు“ అంటూ సీఐ దయాకర్, ఎస్ఐ తాజుద్దీన్ రెండవసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.వరి కోతల తర్వాత కొందరు రైతులు పొలాల్లో కొయ్యలకు నిప్పు పెడుతుండటంతో పక్క పొలాలకు మంటలు వ్యాపిస్తున్నాయి. దీంతో బోరు మోటర్లు, స్టార్టర్లు, పైపులైన్లు పూర్తిగా దెబ్బతిని కాలిపోతున్నాయి. లక్షలు పెట్టి వేసుకున్న బోర్లు, మోటర్లు ఒక్క నిమిషంలో బుగ్గిపాలవుతుండటంతో బాధిత రైతుల ఆవేదన మామూలుగా లేదు. “మా పొలం తగలబడకపోయినా.. పక్కోడి నిప్పు మా బతుకును కాల్చేస్తోంది“ అంటూ రైతులు కన్నీరు పెడుతున్నారు.ఆరు ఎకరాల పామ్ ఆయిల్ బుగ్గి: గత 20 రోజుల క్రితమే మండలంలో ఒక రైతు వరి కొయ్యలకు పెట్టిన నిప్పు.. చల్వాయి, రాంనగర్ గ్రామాలలోపక్కనే ఉన్న ఆరు ఎకరాల పామ్ ఆయిల్ సాగుకు వ్యాపించి పూర్తిగా బుగ్గి అయిపోయింది. లక్షల్లో నష్టం వాటిల్లడంతో ఆ రైతు కోలుకోలేని దెబ్బతిన్నాడు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. “ఒక్క అగ్గిపుల్లతో పొలం శుభ్రం చేసుకోవాలనే ఆలోచనతో రైతు చేస్తున్న పని.. చివరకు రైతుకే శత్రువుగా మారుతోంది. రైతుకు రైతే శత్రువు అవుతున్నాడు“ అని సీఐ దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల భూమిలోని సూక్ష్మజీవులు, వానపాములు మాడి మసై పోతున్నాయని, భూసారం పూర్తిగా దెబ్బతింటోందని తెలిపారు. పైగా విష వాయువులతో గాలి కలుషితమై శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. పంట వ్యర్థాలు తగలబెట్టడం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనల ప్రకారం నేరమని ఎస్ఐ తాజుద్దీన్ స్పష్టం చేశారు. “ఇప్పటివరకు అవగాహన కల్పించాం, హెచ్చరికలు జారీ చేశాం. ఇకపై ఉపేక్షించేది లేదు. ఎవరైనా వరి కొయ్యలు తగలబెడితే స్పాట్‌లోనే కేసు నమోదు చేస్తాం. 2 ఎకరాల లోపు ..2,500, 5 ఎకరాల వరకు ..5,000, ఆ పైన ..15,000 జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు పెడతాం“ అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, వ్యవసాయ శాఖలతో సమన్వయం చేసుకుని ప్రతి గ్రామంలో నిఘా పెంచామని తెలిపారు. డ్రోన్ కెమెరాలతో పాటు గ్రామాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వరి గడ్డిని తగలబెట్టకుండా పశువుల మేతగా, వర్మీ కంపోస్టుగా మార్చుకోవాలని రైతులకు సూచించారు.“రైతన్నా ఆలోచించు.. నువ్వు పెట్టే నిప్పు నీ బిడ్డ ఊపిరినే తీస్తోంది, పక్కోడి బతుకును కాల్చేస్తోంది. పుడమిని కాపాడుకుందాం“ అని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు.

## మిత్రుడి కుటుంబానికి భరోసా ఇచ్చిన స్నేహితులు.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

చిన్ననాటి స్నేహం ఎంత గొప్పదో మరోసారి నిరూపించారు కొంతమంది చిన్ననాటి స్నేహితులు తమతోపాటు చదువుకున్న మిత్రుడు ముకిడే రవి తండ్రి ముకిడే రాజేశ్వరరావు ఇటీవల వడదెబ్బ కారణంగా మృతి చెందడంతో ఈ సమయంలో మిత్రుడు రవి కుటుంబాన్ని పరామర్శించిన చిన్ననాటి స్నేహితులు, వారికి ధైర్యం చెబుతూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కుటుంబానికి అండగా నిలవాలని భావించిన స్నేహితులు, తమ వంతుగా రూ.9,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంక్షోభ సమయంలో తోడుగా నిలవడం స్నేహితుల బాధ్యత అని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తు రమేష్, చంద్ర చారి, మూల గణేష్ రెడ్డి, చిట్టి రెడ్డి జలపతి రెడ్డి, చెరుకుపల్లి రాజకుమార్ రెడ్డి, తుత్తూరు మహేందర్, గోరంటల రాజు, గొర్రె మహేందర్, కుసుమ వేణుగోపాల్, మామిడి చెట్టి రాజేందర్, తిరుపతి గౌస్ పల్లి, కందకట్ల నరేష్, మోత్కూరి రాజు, మూడేళ్ల అశోక్, బొమ్మెన రాజయ్య, రేణికుంట్ల సురేష్, కొడారి గణేష్, లవ్లీ చోటు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రుణ మేళా

**గ్రామీణ బ్యాంక్ 29 సంఘాలకు 2కోట్ల 48లక్షలు**

**స్టేట్ బ్యాంక్ 18 సంఘాలకు 1కోటి 5లక్షలు**

**బ్యాంకు రుణాలు పంపిణి..**

**వెంకటాపురం ప్రభాతవార్త** వెంకటాపురం మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన( 99) రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో సెర్ప డీ ఆర్ డీ ఏ ద్వారా స్వయం సహాయ సంఘాలకు రుణ మేళా కార్యక్రమం నిర్వ హించారు. వెంకటాపురం గ్రామీణ బ్యాంక్ 29 మహిళా సంఘాలకు 2 కోట్ల, 48లక్షలు, స్టేట్ బ్యాంకు 18,సంఘాలకు 1కోటి, 5లక్షల బ్యాంకు రుణాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో,బ్యాంకు మేనేజర్లు, ఏ పి ఎం, మాట్లాడుతూ.. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు జీవనోపాధి పెంపుదలకు వాడుకోవాలని తెలిపారు. సక్రమంగా యూనిట్లు నెలకొల్పి ఆదాయం పెంచుకొని నెల వారిగా సక్రమంగా రుణాలు చెల్లించాలని తెలియజేసారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు మే 25నుంచి 30వరకు జరగాయని ఈ రోజు చివరి షెడ్యూల్ అని తెలిపారు.మండలంలో అన్ని గ్రామాలలో మహిళా సంఘ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘం సభ్యులకు ఇచ్చే సంక్షేమ పథకాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కోటి మంది మహిళలకు కోటి చీరలు, ప్రతి మండలానికి బస్సు, అక్షర మాల, తెలంగాణ ప్రగతి గురించి ప్లాకార్డ్స్ ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడివో జమ్మిలాల్, ఏ పి ఎం అప్పారావు, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, గ్రామీణ బ్యాంకు మేనేజర్ రత్నాకర్, స్టేట్ బ్యాంకు మేనేజర్ నిమ్మ బుచ్చయ్య, సిసి శంకరమ్మ, వెంకటనర్సమ్మ, సమ్మయ్య, ఎం ఎం ఎస్ కోశాధికారి పూనెం ఉషారాణి, మండల సమాఖ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కండక్టర్ మృతి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;;** మండలంలోని పాలంపేట గ్రామానికి చెందిన కండక్టర్ మూల వేణు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మూల వేణు మహబూబాబాద్ డిఫోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు కాలేశ్వరం లోని సరస్వతి అంత్య పుష్కరాలలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వేణు శుక్రవారం సాయంత్రం తన మొబైల్ ఫోన్ పోవడంతో మరో కండక్టర్ తో కలిసి టూవిలర్ పై కాటారంలో కొత్త ఫోన్ కోనుక్కుని తిరిగి వస్తున్న క్రమంలో కాళేశ్వరం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకోనగా కిందపడి తలకు బలమైన గాయాలు కాగా అక్కడి నుంచి అంబులెన్స్ లో ఎంజిఎం ఆస్పత్రికి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు కాగా గతంలో మృతుడి తండ్రి మూల సుధాకర్ కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతిచెందారు వేణు మరణం తో గ్రామంలో విషాద చాయాలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, తల్లి, తమ్ముడు ఉన్నారు.



# స్వచ్ఛ కమలాపూర్ కోసం సర్పంచ్ శ్రమదానం

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్: "పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం" అని కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ పిలుపునిచ్చారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు రాత్రింబవళ్లు కష్టపడే పారిశుధ్య కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన కోరారు. ఖిస్వచ్ఛ కమలాపూర్ఖి లక్ష్యంతో చేపట్టిన ఖిఊరు కోసం ఒక్క రోజు శ్రమదానంఖి కార్యక్రమం నాలుగో వారం కూడా విజయవంతంగా కొనసాగింది. శనివారం 11వ వార్డులో తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో కలిసి సర్పంచ్ స్వయంగా రోడ్లపై చెత్త ఊడ్చారు, మురికి కాలువల్లో పూడిక తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు చేసే పనిని గ్రామస్థులకు ప్రత్యక్షంగా చూపించేందుకే ఈ శ్రమదానం చేపట్టామని



తెలిపారు. "గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం కేవలం పంచాయతీ బాధ్యతే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ఎవరి ఇంటి పరిసరాలు వారే శుభ్రం చేసుకుంటేనే రోగాలు దూరమవుతాయి" అని ఆయన అన్నారు. కమలాపూర్‌ను జిల్లాకే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, వార్డు సభ్యులు, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని శ్రమదానం చేశారు. ప్రతి వారం ఒక వార్డు చొప్పున ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.




# మరుగున పడిన దామెర చెరువు సుందరీకరణ

(పరకాల ప్రభాతవార్త )

పరకాల పట్టణ నడిరోడ్డున ఉన్న దామెర చెరువు సుందరీకరణ మరుగున పడింది. దీంతో శిఖం భూమిలో నుంచి రహదారి వేశారు. రోడ్డు వేయడంతో ఆ ప్రాంతంలో ఉన్న సుమారు ఆరున్నర ఎకరాల దోభీ ఘాట్ ఔట్ అయిపోయింది. ఒకప్పుడు వెల్లంపల్లి రహదారి వరకు విస్తరించి ఉన్న దామెర చెరువు శిఖం క్రమేణా పట్టాభూముల పేర మటుమాయమై పోయింది. దామెర చెరువుకు ఉన్న ఐదు తూముల నాలాలు రూపు లేకుండా పోయి భవనాలు వెలిశాయి. ఇదంతా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రమేయంతోనే జరిగిందనేది ఆ ప్రాంత వాసులు, రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దామెర చెరువు దిగువన ఉన్న ఆయకట్టుదారులు పత్తి లాంటి వాణిజ్య పంటతో పాటు వరి పండిస్తుంటారు. దామెర చెరువు తూము నాలాల ద్వారా సాగునీరు చేరాల్సి ఉంటుంది. అయితే నాలాలు మాయం కావడంతో సాగు భూములు బీడు భూములయినాయి. ప్రస్తుతం తుమ్మ చెట్లతో కంచెలుగా మారిపోతున్నారు. అందులో అనేక అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతుండడం గమనార్హం. దాంతో దిగువ ప్రాంత రైతులు సేద్యం చేయలేక పోతున్నారు. ఇ క్రమంలో తమ భూములను నివాస స్థలాలుగా విక్రయించడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా దామెర చెరువును తోలుత వాటర్ స్టోరేజీగా మార్చారు. అందులో ఎస్సారెస్పి కాలువ ద్వారా నీటిని నింపారు. ఇది భూగర్భ జలాల వృద్ధికి అని నిర్ణయించారు. మారుతున్న ప్రభుత్వాలతో దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చాలని సుందరీకరణ పనులు చేపట్టారు. కట్టపై ఫార్మేషన్ రోడ్డు వేశారు. చెరువు మొదట్లో బతుకమ్మ పండుగ కోసం విగ్రహం ఏర్పాటు చేశారు. నీళ్ళు ఉన్నప్పుడు చేపట్టిన సుందరీకరణ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడం గమనార్హం. దామెర చెరువులో ఏర్పాటు చేసిన



బోటింగ్ సిస్టంకు ఏర్పాటు కూడా చేశారు. అది కూడా మున్నాళ్ళ ముచ్చటేనని జనం విమర్శిస్తున్నారు. సుందరీకరణ పేరుతో దామెర చెరువు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరకాల శివారులోని స్థలాలు గృహాలుగా వృద్ధి చెందుతున్నాయి. అటువైపు నాగారం శివారు పైడిపల్లి చెరువు సమీపం నుంచి పరకాల వైపుకు ఇండ్ల నిర్మాణాలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలోనే దామెర చెరువు దిగువ ఆయకట్టు ప్రాంతంలోని సేద్యపు భూములు ఆవాసాలుగా మారి కాలనీగా వెలిసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు. కాగా మండలంలోనే పెద్ద గ్రామమైనా నాగారం గ్రామం నుంచి పైడిపల్లి విడిపోయి గ్రామ పంచాయతీగా ఆవిర్భవించింది. ఇదిలా ఉంటే త్వరలోనే రాజీపేట, సీతారాంపురం (మాదారం)గ్రామాలు పరకాల పురపాలకంలో విలీనమైనట్లుగానే నాగారం కూడా పరకాల పురపాలకంలో విలీనం అవుతుందేమోనని సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలి

రాయపర్తి ప్రభాత వార్త మే 30



ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయవలసిందిగా ప్రగతిశీల ప్రజా సమితి పార్టీ వ్యవస్థ స్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు. భూక్య దర్గయ్య నాయక్ ప్రభుత్వం చేశారు.జర్నలిస్టు రాజకీయ విశేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ పై జనసేన చంద్రబాబు మోడీ కుమ్మక్కై ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రొఫెసర్ నాగేశ్వర్ పై ఆక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం నాగేశ్వర్ తన వ్యా ఖ్యాలనుఉపసంహరించుకున్నప్పటికీ దురుద్దేశంతో కేసులు పెట్టి మానసికంగా దెబ్బ తీయాలని ఉద్దేశంతోనే ప్రొఫెసర్ నాగేశ్వర్ పై అక్రమ కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను భయాందోళన గురిచేయాలని ప్రభుత్వాల పాలనలో ఇదొక కుట్రని అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా ప్రజా ప్రతినిధిగా ఎన్నికై భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగం యొక్క హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం ద్వారా ప్రశ్నించే హక్కును కాల రాసిన ప్రభుత్వాలు కాలగర్భములో పోయినాయి అని చరిత్ర చెపుతున్న సత్యాన్ని ఏపీ ప్రభుత్వం గుర్తించకపోతే రాబోయే రోజుల్లో ఏపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు.ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ పై వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులను వెంటనే రద్దు చేయకపోతే ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో వామ పక్ష ప్రజాసంఘాల ప్రగతిశీల ప్రజా సమితి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఏపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పరకాలలో వైట్ కాలర్స్ దందా

### వాళ్ళు వాలు పీక్కు తినడమే రివాజు

( పరకాల ప్రభాత వార్త )

అది పురపాలక సంఘం కేంద్రం. బస్ స్టేషన్ చౌరస్తా... అక్కడ ఒక టీ హోటల్ ఉంటుంది. అది వైట్ కాలర్ ల అడ్డా.ఇది పరకాలలో కొనసాగుతున్న వైట్ కాలర్స్ దందా. ఫిర్యాదు వచ్చిందా చాలు, వెంటనే అక్కడ వాలిపోతారు. ఈ తంతు పరకాలకు చెందిన తృతీయ శ్రేణి నాయకులు.ఫిర్యాదుదారును పీక్కు తినడం వాళ్ళ రివాజు. ఈ వైట్ కాలర్స్ వర్గాలు ఏరియాల వారీగా యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. వీళ్ళది అంతుచిక్కని తీరు. ఒక వర్గం రెండు వర్గాలుగా విడిపోతుంది. ఫిర్యాదులు చేసుకున్న వారి వద్ద విడిపోయిన వైట్ కాలర్స్ వర్గీయులు వాలిపోతారు. న్యాయం చేస్తాం.. ఒక్కసారిలో పంచాయతీ పూర్తి కాదు. దానిని వాయిదాలు వేస్తూ వస్తుంటారు. పంచాయతీ వచ్చినప్పుడల్లా టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం విందు భోజనం వాళ్ళ మెను. ఒక్క వాయిదా ఆగిపోయిన రోజువారీగా రూ. 1000 చొప్పున ఇవ్వవలసిందే. వివిధ రకాల పంచాయతీలను వీళ్ళు గుత్తాగా తీసుకుంటారు. ఒక్కోరకమైన పంచాయతీకి ఒక్కో రేటు. ఈ పంచాయతీల్లో డబ్బులు తీసుకోవడం, తినడం వరకే.భార్యాభర్తల పంచాయతీ అనుయాయుల గొడవ, గెట్టు తగాదా, దాడులు చేసుకున్న కేసులు, ప్రేమికుల గొడవలు ఇలా ఒక్కొక్కటి సపరేటే. కొన్ని పంచాయతీలను సుపారిస్థాయిలో తీర్పులు, కొందరి వద్ద వాయిదా పేరా తిని,తాగడం వీళ్ల రివాజు. ఈ వైట్ కాలర్స్ లో ఒక్కొక్క పార్టీకి చెందిన తృతీయశ్రేణి నాయకులు ఉండడం గమనార్హం. వీళ్ళకు ఎలాంటి సొంత వ్యాపారాలు ఉండవు. వైట్ కాలర్స్ పంచాయితీల ద్వారానే వాళ్ల జీవనం. ఈ వైట్ కాలర్స్ లో కొందరు భార్యలు ప్రభుత్వ ఉద్యోగులు కావడం గమనార్హం.

## ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు

పరకాల మే 30 (ప్రభాత వార్త

) ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని పరకాల పురపాలక సంఘం చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ అన్నారు. శనివారం పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న వాటర్ సప్లై లైన్ మెన్ గాటిపల్లి నర్సింగ రావు పదవీవిరమణ పొం దుతున్న సందంర్భంగా మున్సిపల్



కార్యాలయంలోని సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందిన గాటి పల్లి నర్సింగరావు దంపతులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నర్సింగరావు ఉద్యోగంలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని తెలిపారు. పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ సిహెచ్ రంజిత్, వైస్ చైర్మన్ ఏకు దివ్య, కౌన్సిలర్లు దుబాసి వెంకటస్వామి, బొచ్చు శ్యామల, ఆకుల లావణ్య, బొచ్చు మాధవి, కుక్కల విజయ్ కుమార్, బండి శ్రీధర్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దామెర మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడిగా బత్తిని రాజు ఎన్నిక

దామెర, మే 30,ప్రభాత వార్త

దామెర మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడిగా బత్తిని రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఉపసర్పంచ్‌లు, గ్రామ పెద్దలు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ ౯జేశారు.ఉ పసర్పంచ్‌ల సమ స్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల సమన్వయం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని



ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షుడిగా ఎన్నికైన బత్తిని రాజు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మండలంలోని అన్ని ఉపసర్పంచ్‌లతో కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్

భీమదేవరపల్లి:మే 30 (ప్రభాత వార్త) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించి,వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం సుజాత మాట్లాడుతూ ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని,కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయాన్నే పనులకు హాజరు కావాలని సూచించారు.ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పని ప్రదేశంలో అవసరమైన నీడ,తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.కూలీలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ కూలీలు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న కిషోర బాలికల మాక్ పార్లమెంట్

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*వరంగల్ సిటి మే30 ప్రభాతవార్త*

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా శక్తి వారోత్సవాల్లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ఆధ్వర్యంలో శనివారం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్‌లో స్నేహ సంఘ కిషోర బాలికలతో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం పిల్లలను ఆకట్టుకుంది. మాక్ పార్లమెంట్‌లో విద్య, ఆరోగ్యం,భద్రత,ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, రవాణా,మౌలిక వసతులు, కిషోర బాలికల్లో రక్తహీనత, స్నేహ సంఘాల అవసరం, బాలికల సాధికారత వంటి అంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు ఆసక్తికరంగా సాగాయి.స్పీకర్,డిప్యూటీ స్పీకర్,ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకులు, పాలకపక్ష సభ్యులు, రిపోర్టర్లు,తీర్మానాల కమిటీ సభ్యుల పాత్రలను బాలికలు సమర్థంగా పోషిస్తూ పార్లమెంట్ విధానాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని బాలికలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ"కిషోర బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.సమస్యలను గుర్తించడం,పరిష్కారాల,నాయకత్వ నైపుణ్యాలు, సమాజ,దేశ నిర్మాణానికి చైతన్యవంతమైన యువత అవసరం అన్నారు.ఈ స్నేహ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా వరంగల్ జిల్లాలో పాటు 33 జిల్లాలలో నిర్వహిస్తున్నామన్నారు.బాలికల సాధికారత, ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా 'ఉల్లాస్-అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లు,లెర్నర్లను సన్మానించారు.అనంతరం వైద్య శాఖ సహకారంతో కిషోర బాలికలు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.రాణి రుద్రమదేవి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా ఆర్థిక సూచనలు చేశారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,జడ్పీ సీఈఓ రాం రెడ్డి,డీఎంహెచ్ఓ సాంబశివరావు,డీఈఓ రంగయ్యనాయుడు, డీడబ్ల్యూఓ రాజమణి, డీపీఎంలు,ఏపీఎంలు,సెర్ప్ సిబ్బంది,వివిధ గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.



# కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

## రత్నమాల ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి

*ఖిలా వరంగల్ మే30 ప్రభాతవార్త*

మోడీ ప్రభుత్వం కార్పోరేట్ల కు ప్రజల సొమ్ము ను దోచిపెడుతుందని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల కేంద్ర ప్రభుత్వాన్ని అన్నారు. శనివారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని రంగరాజు విజయ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ,ప్రజా సంక్షేమం,ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్షమంటూ,ఆచరణలో అమలు కాని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం,నేడు ప్రజలపై నిత్యవసర సరుకుల ధరలు,పెట్రోల్ డీజిల్ ధరలను ఒక్క నెలలోనే నాలుగుసార్లు పెంచిందని అన్నారు.కాగా ధరలను నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు.కార్పొరేట్లకు వడ్డించే ప్రజల ఆస్తులను ఆపత్కాలములో,పేదల సంక్షేమంపై ఖర్చు చేయాలని,నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.అలాగే రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు, డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, బాశపాక సంగీత,ఠాగూర్ భవాని,మన్నూరు జ్యోతి, పూరెల్ల రాధ,ఎండి జరీనా పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

*వర్ధన్నపేట/మే 30 ప్రభాత వార్త*

తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, మక్కజొన్నకు మద్దతు ధర కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం అనుమతించిన 52 లక్షల టన్నుల కంటే అదనంగా 24 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, రైతుల కోసం రూ. 3,000 కోట్ల భారాన్ని భరించిందని, గత బీఆర్ఎస్ పాలనలో రైతులకు డబ్బులు అందడానికి 67 నెలలు పట్టేది, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కొనుగోలు చేసిన 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నదని కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసం ఆ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న రేవంత్ సర్కార్‌ను చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ ఖీమా నాయక్, కౌన్సిలర్ సిరిపెల్లి వాణి కుమార్ పాల్గొన్నారు.



# మహిళా శక్తి వారోత్సవాలలో మహిళా సమైక్య భవనం లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

*గీసుగొండ ప్రభాత వార్త.*

గీసుగొండ మండలం 30 5 26 శనివారం రోజున ఎల్కుర్తి హవేలీ, ఆరేపల్లి, చంద్రయ్య పల్లి, గంగాదేవి పల్లి, కొనయమాకులు, విశ్వనాధపురం, ఊకల్ హవేలీ, మరియాపురం, శాయంపేట గ్రామాలలో మహిళా శక్తి వారోత్సవాలలో భాగంగా నిర్మించనున్న మహిళా సమైక్య భవనం లకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంఘాల వ్యవస్థ ప్రారంభమైనదని, దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల ద్వారా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ 5 లక్షల నుండి 10 వరకు పెంచి, బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, మహిళా శక్తి సూపర్ బజార్లు, వి హబ్ సెంటర్ ,మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్ కు అనుగుణంగా ఆధునిక వసతులతో గ్రామ మహిళా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసి ప్రారంభోత్సవాలు కూడా మేమే చేస్తాం అని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధికి తోడ్పడే మహిళా సమైక్య భవనాలు ఉపయోగపడతాయన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయాలు






# సిఐటియు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

*ఖిలావరంగల్ మే30 ప్రభాతవార్త*

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్



సిఐటియు వరంగల్ జిల్లా కేంద్రం 40 డివిజన్ కరీమాబాద్ మున్సిపల్ వార్డు కార్యాలయం ముందు సిఐటియు 56వ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సింగారపు కృష్ణ సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికులకు పని భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జవాన్లు సిఐటియు నాయకులు దౌడు స్వరూప,మంద లక్ష్మి ౖ మునిగాల ఐలయ్య,రాజ్ కుమార్,శివ,డ్రైవర్లు వంశీ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో చిన్నారుల నమోదుకు పెద్దపీఠ

## ఇంటింటికీ వెళ్లి ప్రోత్సహించిన మున్సిపల్ చైర్మన్ సారంగపాణి

*వర్ధన్నపేట/మే 30 ప్రభాత వార్త*

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.

ఇంటింటి ప్రచారం.. చిన్నారులకు స్వాగతం కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ సారంగపాణిఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సారంగపాణి మాల కాలనీలో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలిశారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను వివరిస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని కోరారు. అనంతరం కేంద్రానికి వచ్చిన చిన్నారులకు పూలదండలు వేసి, పుస్తకాలను అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికిన చైర్మన్ పాలకుర్తి సారంగపాణి చిన్నారులతో కాసేపు సరదాగా గడిప



ముచ్చటించారు.

మేధో వికాసానికి అంగన్‌వాడీలే పునాదికార్యక్రమంలో భాగంగా చైర్మన్ మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక , మేధో వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలకమైనవి. ప్రాథమిక విద్యతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, మెరుగైన ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించేందుకు చొరవ చూపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపరావు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ లలిత, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, చిన్నారుల తల్లిదండ్రుల స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన మాక్ పార్లమెంట్

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్‌పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అని జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శనివారం బాలలహక్కులు, బాలికలభద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలనసంస్థ గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో స్నేహసంఘాల సభ్యుల మాక్‌పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధమండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్షసభ్యులు, ప్రజాప్రతినిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా అనుభవించారు. సభానిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాలద్వారా తమఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధం వంటి అంశాలపై చర్చించారు. బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం,



సైబర్‌నేరాల నివారణ, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 వంటి అంశాలపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు తమహక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాలల్లో ఆహార భద్రతపై సమస్యలు ఉంటే కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన 1800-425-6605 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

**- విద్యార్థులు ఎలాంటివేధింపులు ఎదురైనా సమాచారం అందించాలి..: డీసీపీ రాజమహేంద్రనాయక్**



బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ భద్రత, స్టాకింగ్ వంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో వక్తృత్వ నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలు, సమస్యలను విశ్లేషించే దృక్పథం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు.

అనంతరం మాక్ పార్లమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉల్లాస్‌కింద ట్రైనర్, లెర్నర్‌లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో భాస్కర్, ఏపీడీ నూరుద్దీన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలనిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5నుంచి 12వరకు జరిగే పదిసప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాకేంద్రంలోని స్టేషన్‌రోడ్డులోగల ప్రభుత్వ ఉన్నతపాఠశాలను ఏర్పాటు చేయగా, మొత్తం 151మంది విద్యార్థులు ఈ పరీక్షకేంద్రంలో పరీక్షలు రాయనున్నారన్నారు.



ఉదయం 9:30గంటల నుంచి 12:30గంటల వరకు ఈపరీక్షలు జరుగుతాయన్నారు. ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ అధికారిని నియమించామన్నారు. పోలీస్‌ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్‌లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్లతనిఖీ నిర్వహించాలని తెలిపారు. మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష ప్రశ్నపత్రాలను, ఓఎంఆర్ షీట్‌ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్షపూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్టభద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు చేరవేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఏసిపి భీంశర్మ, ఏసీజీఈ సత్యనారాయణ, జీసీడీఓ గౌసియాబేగం, డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సంపత్‌రెడ్డి, వివిధశాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాల్కసుమన్ అరెస్ట్ కక్షసాధింపు రాజకీయాలే

**- అవినీతిని ప్రశ్నించినందుకే సుమన్‌పై కేసులు**

**- బాల్కసుమన్ ను ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలి**

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టును జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమే లక్ష్యంగా అక్రమకేసులు నమోదు చేస్తోందని శనివారం ఒకప్రకటనలో ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. సింగరేణిలో జరుగుతున్న వందలకోట్ల రూపాయల అవినీతి, కార్మికులకు ఇచ్చిన హామీలఅమలులో వైఫల్యాలను ప్రశ్నించినందుకే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసి బాల్కసుమన్‌ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి కార్మికుల్లో ఆత్మవిశ్వాసం నింపే ఉద్దేశంతో సుమన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు కావాలనే వక్రీకరించి, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయించారని విమర్శించారు. కేవలం వ్యాఖ్యలఆధారంగా ఆస్తులధ్వంసం కేసులునమోదు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అదేసమయంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు బహిరంగంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ ద్వంద్వవైఖరికి



నిదర్శనమన్నారు. ప్రతిపక్షనేతలపై మాత్రమే కేసులుపెట్టడం ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకులను అక్రమంగా జైలుకు పంపించే ప్రయత్నం చేస్తోందని, ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే బాల్కసుమన్‌పై నమోదుచేసిన కేసులను ఉపసంహరించుకొని ఆయనను తక్షణమే విడుదల చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## జనగామ వార్త



### ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో వేగంపెంచాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి మిల్లువారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, రవాణా, అలాగే మిల్లులవద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది అని కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న వరిధాన్యం కొనుగోళ్లలో వేగంపెంచాలని, త్వరగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా అదనపు ట్రాక్టర్లు, లారీలను కేటాయించాలని సూచించారు. ధాన్యం రవాణా, కొనుగోళ్ల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతికేంద్రంలో అవసరమైన వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీవో భాస్కర్, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణ శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ శాఖఅధికారి అంబికాసోనీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పోషకాహారం ప్రాథమిక విద్యకు అంగన్వాడీలు వేదిక



తరిగొప్పుల, మే 30 ప్రభాతవార్త :

పోషకాహారం, ప్రాథమికవిద్యకు అంగన్‌వాడీలు వేదికలని, చిన్నారుల సమగ్రాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతోకీలకమని, అర్హులైన ప్రతీచిన్నారిని అంగన్‌వాడీల్లో నమోదు చేయించాలని అక్కరాజుపల్లి గ్రామసర్పంచ్ మంచినీళ్ళ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో శనివారం “అమ్మ మాట.. అంగన్‌వాడి బాట” అవగాహన ర్యాలీలో సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవల ప్రాధాన్యత, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమికవిద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పలుచని రజిత, మినుకూరి రమ, ఆయాలు రజిత రేణుక, మహిళలు పాల్గొన్నారు.

### వెంట వెంటనే ధన్యాన్ని తరలించండి

నర్మెట, మే 30 ప్రభాతవార్త :

వర్షాకాలం ఆరంభమైనందున కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ బెన్‌షాలోం తెలిపారు. వెల్దండలోని ఐకెపి కేంద్రంతోపాటు నర్మెట ఉమామహేశ్వర ఇప్పరగడ్డ జై భవాని రైస్ మిల్లులను శనివారం ఆకస్మిక తనిఖీచేసి రికార్డులను ధాన్యం నిలువలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఆయనవెంట తహసిల్దార్ కాలకుంట్ల వెంకట రామానుజాచార్యులు ఆర్ఐ సింగార సాయిబాబా, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే దొంతి

-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త

మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యప్రణాళికలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెపా) ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు మునిసిపల్ పరిధిలోని మహిళా సంఘాలకు 102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందిస్తుందని, ఈ రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతమై స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ , ఆర్డీఓ ఉమారాణి, మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ రమణ రెడ్డి ,యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ కమలాకర్, డీపీఎం రేణుక, తదితరులు పాల్గొన్నారు.




## ప్రీ స్కూల్‌లో విద్యార్థుల నమోదు



నర్సంపేట,మే 30,ప్రభాతవార్త

ప్రీ స్కూల్‌లో విద్యార్థుల నమోదు ప్రక్రియ చేపట్టారు.శనివారం నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి సెంటర్ 2 లో అమ్మ మాట బంగారు బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ (2.5ఏండ్ల) పిల్లల నమోదు ప్రక్రియతో పాటుగా అంగన్వాడీ కేంద్రాల్లో 56 ఏండ్లు పూర్తి అయిన పిల్లలకు విద్యారంభం సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సర్టిఫికెట్ ఒకటో తరగతికి ఉపయోగపడనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు.అంగన్వాడీ పరిధిలో అర్హులైన 3 నుండి 6 సంవత్సరాల అర్హులైన పిల్లలను గుర్తించి నమోదు చేయించినట్లు తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లో నేర్చుకోవడానికి అనువైన వాతావరణం కల్పిస్తున్నట్లు ఏసీడీపీఓ జ్యోతి తెలిపారు.ఆట పాటలతో,రకరకాల వస్తువులతో పిల్లల్లు నేర్చుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.చదవడానికి రాయడానికి కావలసిన నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.అంగన్వాడీలో చదువు సమగ్రాభివృద్ధికి నెలవు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ జ్యోతి,సూపర్వైజర్ అరుణ,ఇటుకాలపల్లి సెంటర్ 2 టీచర్ రమాదేవి,మిగతా అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



నర్సంపేట, మే 30, ప్రభాతవార్త

బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో ఉత్తమ కురుమ విద్యార్థి పురస్కారాలను 2025-26 సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను శుక్రవారం లక్నేపల్లి దగ్గర గల బిట్స్ కళాశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రంతోపాటు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బుడగొండ బిక్షపతి కురుమ, గౌరవ అధ్యక్షులు కోరే సుధాకర్ కురుమ, ప్రధాన కార్యదర్శి కంకల రాజు కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ కిరణ్ కుమార్ కురుమ, కోశాధికారి కంచు రాజు, ఉపాధ్యక్షులు అమ్మ రాజేష్, పోతరాజు బాబు, కోరే రాము, ముఖ్య సలహాదారులు అమ్మరాజు, కోరే రాజేష్, పోతరాజు లింగయ్య, ఖానాపురం మండల అధ్యక్షులు పోతరాజు కుమారస్వామి కురుమ, ముఖ్య అతిథులుగా హాజరైన కంచు ప్రభాకర్ కురుమ, బెల్లం బాలరాజు కురుమ బిట్స్ కళాశాల ప్రిన్సిపల్ హరిహరన్, వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు కుల బాంధవులు పాల్గొన్నారు.

## నేడు 17వ వార్డులో ఓటరు జాబిత ప్రత్యేక సవరణ

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త

పట్టణంలోని 17వ వార్డులో నేడు షాది ఖాన యందు ఓటరు జాబిత ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కౌన్సిలర్ అయూబ్‌ఖాన్ ఒక ప్రకటణ ద్వారా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఓటరు జాబితాలో తప్పిదాలు, మార్పు చేర్పులు ఉన్న వారు హాజరై సరిచేసుకోవాలన్నారు. ఓటరు జాబిత సవరణ కార్యక్రమం ద్వారా డూప్లికేట్ ఓట్ల రద్దు, మరణించిన వారి పేర్ల తొలగింపు, నివాసం మారిన ఓటర్ల అడ్రస్ సవరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత ప్రాముఖ్యమైనదని 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీ యువకులు ఓటును నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఇంటర్నేషనల్ అవార్డుకు ఎన్నికైన మేగవత్ చందు నాయక్

మర్రిగూడ,మే30,ప్రభాతవార్త:

సామాజిక సేవలకు ప్రతిఫలంగా గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు మెగావత్ చందు నాయక్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డుతోపాటు ఇంటర్నేషనల్ అవార్డుకు ఎన్నికయ్యారు.జూన్ 15న తెలంగాణ సారస్వత పరిషత్ బొగ్గులకుంటలో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో మేగవత్ చందు నాయక్ ఈ అవార్డును అందుకోనున్నట్లు ఈ సందర్భంగా స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ప్రకటన విడుదల చేస్తూ 2017 నుండి 2026 వరకు చందు నాయక్ సామాజిక సేవా చేసిన నేపథ్యంలో వివిధ రంగాల్లో విద్యార్థులకి,దివ్యాంగులకి నిరుపేదలకు ఆయన చేస్తున్న సామాజిక సేవలు గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుతో పాటు ఇంటర్నేషనల్ అవార్డు అందజేస్తున్నట్లు డాక్టర్ రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంతోమంది ముఖ్య అతిథులు హాజరవుతారని,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## చలపర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం



దుగ్గొండి, మే 30, ప్రభాతవార్త

మండలంలోని చలపర్తి గ్రామంలో కోల నరసయ్య వీరలక్ష్మి జ్ఞాపకార్థం లైన్స్ క్లబ్ నర్సంపేట గ్లోరీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 400 మంది రోగులకు వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వరంగల్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ తల్లిదండ్రుల గుర్తుగా ఉచిత శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శిబిరంలో వైద్య సేవలు అందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి రమణారెడ్డి, మోతే సమ్మిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, వేములపల్లి రాజు వైద్యులు డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ హరి రమాదేవి, డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ శంకర్, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీపక్, దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి, సర్పంచ్ కోటగిరి భాస్కర్, డ్వాక్రా సిసి పొగాకు సుజాత, కోల నరసయ్య, వీరలక్ష్మి, మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ కోల వెంకటేశ్వర్లు, జ్యోతి సతీష్, భరత్ భగత్ పాల్గొన్నారు.

## ప్రజా ఆందోళనలను జయప్రదం చేద్దాం

దుగ్గొండి, మే 30, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రజా ఆందోళనలను చేపడుతున్నట్లు ఈ ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజలకు ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. శనివారం దుగ్గొండి మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఈనెల 22, 23, 24 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ కిసాన్ భవన్లో జరిగిన ఎం సి పి ఐ(యు) కేంద్ర కమిటీ సమావేశాలో తీసుకున్న నిర్ణయాలలో భాగంగా ఈ ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమెరికా సామ్రాజ్య వాదుల కబంధ హస్తాలలో చిక్కుకొని, భారత ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నారని, తద్వారా నిరుద్యోగం, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, మహిళా,విద్యార్థి,కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలును ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచి ఆందోళనల కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్ల పంపిణీ



చెన్నారావుపేట,మే 30,ప్రభాతవార్త

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్లను గ్రామ అధ్యక్షులు బానోతు బాలు పంపిణీ చేశారు.శనివారం గొల్లభామ తండా గ్రామపరిధిలో ఉపాధి హామీ పనులకు హాజరైన కూలిలకు గ్రామ కాంగ్రెస్ ఇంచార్జ్ అంగోతు స్వామి నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి కూలిలకు మజ్జిక పాకెట్లు పంపిణి చేశారు.మండల పరిధిలో ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలిలకు మజ్జిక పాకెట్స్ పంపిణి చేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంగోతు స్వామి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు బాలు నాయక్,సర్పంచ్ గుగులోతు బాలు, ఉప సర్పంచ్ గుగులోతు నీల రామోజీ,వార్డు సభ్యులు ఈరమ్మ,భాస్కర్,స్వామి,వనిత,గీతా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నర్సింహులపేట,మే30 ప్రభాతవార్త

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు నర్సింహులపేట ఎస్సై వెంకన్న శనివారం తెలిపారు.మండలంలోని కౌసల్యదేవిపల్లి ఆకేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కు తరలించి డ్రైవర్ తో పాటు వాహన యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జయశంకర్ వార్త

# కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తాం

కొంత జాప్యం జరిగింది వాస్తవమే
వరుసగా 26 సంవత్సరాల నుంచి
లాభాలు తీసుకొస్తున్న ఒకే ఒక్క సంస్థ
సింగరేణి ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ
జనరల్ బి జనక్ ప్రసాద్



**భూపాలపల్లి, మే 30, ప్రభాతవార్త** వరుసగా 26 సంవత్సరాల నుంచి లాభాలు తీసుకొస్తున్న ఒకే ఒక్క ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి సంస్థ, సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు నెర వేర్చటంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడి ఉన్నప్ప టికీ వాటిని అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. భూపాలపల్లి పర్య టనలో భాగంగా ఏరియాలోని సింగరేణి గెస్ట్ హౌస్ లో శనివారం ఏరియా ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి మధుకర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించగా జనక్ ప్రసాద్ మాట్లా డారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో 11 మంది ఎమ్మెల్యేలు గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సింగరేణి కార్మికులు ముఖ్యమైన పాత్ర పోషించారు. అదేవిధంగా గెలిచిన సింగరేణి యూనియన్ , అధికార కాంగ్రెస్ సింగరేణి కార్మికులు సమస్యలు పరిష్కారం చేయడంలో కొంతమేరకు వెనుక పడడం వాస్తవం అన్నారు . కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయినటువంటి ఐ ఎన్ టి యు సి కూడా సింగరేణి కార్మికుల సమస్యలు అను కున్నంత మేరకు పరిష్కరించడంలో వెనుకబడి ఉన్నామని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ ఏర్పాటులో సింగరేణి కార్మికులు ముఖ్యపాత్ర పోషించారని వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడి ఉందని గుర్తు చేశామన్నారు. ఈ విషయం పైన పలుమార్లు సింగరేణి ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి వివరించామని పేర్కొన్నారు. ఈ నెల 25 తేదీన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరవతో భట్టి విక్రమార్క ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలతో బొగ్గు శాఖ కార్యదర్శి , ఎమ్మెల్యేలు , సింగరేణి డైరెక్టర్లతో కలిసి దాదాపుగా ఐదు గంటల సమయం తీసుకుని సింగరేణి సమస్యలపై వారితో సుదీర్ఘంగా మాట్లాడుతూ భారతదేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ వరుసగా 26 సంవత్సరాలుగా లాభాలు తీసుకురాలేదని తీసుకొచ్చిన ఒకే ఒక సంస్థ సింగరేణి అని కొనియాడారు. ఏ ప్రభుత్వ రంగ సంస్థ కూడా ఇప్పటివరకు వరుసగా లాభాలు తీసుకురాలేదని ఒక సింగరేణి సంస్థ లాభాలు వరుసగా తీసుకొచ్చిందని సింగరేణి మీకు అన్ని విధాల పన్నులైన డివిడెండ్ , రాయల్టీ , సెస్ ఇచ్చినప్పటికీ కార్మిక సమస్యలను పరిష్కరించ కుండా ఆలస్యం చేయడం సమంజసం కాదని వివరించడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలైనా పాత విధానం పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహించడం, విజిలెన్స్ కేసుల పరిష్కారం కు తక్షణ మార్గం, మారుపేరుల సమస్య, సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ చెల్లించడం లాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. గుర్తింపు సంఘమైన ఏఐటియుసి గత రెండున్నర సంవత్సరాలుగా ఎప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని అన్నారు. ఏదైనా సమస్య పరిష్కరిస్తే మేమే పరిష్కరించామని అంటున్నారని. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే ఐఎన్టియుసి యూనియన్ పైన ఆ నెపం పెడుతున్నారని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో కొనసాగిన కెసిఆర్ సింగరేణి సంస్థను అధోగతి పాలు చేశారని ఆరోపించారు. సకల జనుల సమ్మెతో సింగరేణి గని కార్మికులు తెలంగాణ రాష్ట్రంలో సాధించగా తెలంగాణలో ఉన్నటువంటి సింగరేణి సంస్థను అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో 13 మంది ఎంపీలు ఉన్న మోడీకి ఊడిగం చేశారని సింగరేణి సర్వ మునిగిపోతున్న పార్లమెంటులో ఏనాడు ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. పదేళ్లపాటు సింగరేణి సంస్థలో గులాబీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి సింగరేణి సంస్థను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి సంస్థను గాడిలో పెట్టడంతో పాటు 14 నూతన గనులను తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రెటరీ వికాస్ యాదవ్, పసునూటి రాజేందర్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, రఘుపతి రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు, భూపాలపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, సెంట్రల్ సెక్రెటరీ చిప్పకుర్తి సదయ్య ,బొడ్డు అశోక్, రవికిరణ్,ఎనగంటి శంకర్ రెడ్డి ,దుర్గం రవి,బత్తుల వెంకటేశ్వర్లు, సజ్జనపు స్వామి ,చేరాలు, మండల శ్రీనివాస్, గొట్టిముక్కల రఘునాథ రెడ్డి, చంటి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ రికార్డుల్లో మొగుళ్లపల్లి పంచాయతీ అధికారి సుభాష్ చంద్రబోస్



**మొగుళ్లపల్లి, మే 30, ప్రభాత వార్త:** గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన గిన్నిస్ అచీవర్స్ మీట్లో మొగుళ్లపల్లి మండల పంచాయతీ అధికారి యు. సుభాష్ చంద్రబోస్ గిన్నిస్ రికార్డు సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న గిన్నిస్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన అంతర్జాతీయ కీబోర్డ్ ప్రదర్శనలో 22 దేశాల నుండి 2,000 మంది పాల్గొన్నారు. గంటపాటు ఏకధాటిగా కీబోర్డ్ వాయించిన వారిలో అద్భుత ప్రతిభ కనబరిచిన 777 మందిని గిన్నిస్ రికార్డుకు ఎంపిక చేశారు. అందులో సుభాష్ చంద్రబోస్ ఒకరిగా నిలిచారు. ఈ సందర్భంగా మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి గారు ఆయనకు స్వయంగా సర్టిఫికేట్ అందజేసి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో రికార్డు సాధించిన సుభాష్ చంద్రబోస్ ని పలువురు ప్రముఖులు, అధికారులు ప్రశంసించారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...

నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు



**పలిమెల, మే30, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పలిమెల మండల కాంగ్రెస్ కమిటీ మండల కేంద్రంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వ హించారు. మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు అందరి సమక్షంలో భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ప్రజా నాయకుడికి నీరాజనాలు...కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు మాట్లాడుతూ... మంథని నియోజకవర్గ రూపురేఖలను మార్చడమే కాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న అపర భగీరథుడు, మేధావి మంత్రి శ్రీధర్ బాబు అని కొనియాడారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసమే తపించే ఇటువంటి నాయకుడి జన్మదిన వేడుకలను పలిమెల మండలంలో జరుపు కోవడం తమకెంతో సంతోషాన్ని ఇస్తోందని అన్నారు. శ్రీధర్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాలుగొన్నారు.

## ఉద్యోగ విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి

సన్మాన కార్యక్రమానికి హాజ రైన కార్మిక నేత జనక్ ప్రసాద్



**భూపాలపల్లి, మే 30, ప్రభాతవార్త** ఉద్యోగ విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాలు అమలు కమిటీ చైర్మన్ ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక ప్రసాద్ అన్నారు. భూపాలపల్లి సింగరేణి ప్రాంతంలోని ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న మద్దినేని శేషారత్నం శనివారం ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా కొనసాగుతున్న మద్దినేని శేషారత్నం ఉద్యోగ విరమణ కార్యక్రమంకు బి జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకవైపు విధి నిర్వహణతో పాటు మరోవైపు కార్మిక నేతగా రాణించడం శేషారత్నం కూడా దక్కుతుందని అన్నారు. శేషారత్నం సింగరేణిలో అనేక ఏరియాల్లో విధులు నిర్వహించి విశిష్ట సేవలను అందించి మంచి పేరు సంపాదించారని, అదే విధంగా ఐఎన్టియుసి యూనియన్లో తన సేవలను అందించారని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా యూనియన్ తరపున శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంకు ఐఎన్టియుసి భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి అధ్యక్షత వహించగా కేంద్ర కమిటీ నాయకులు ధర్మపురి, వికాస్ యాదవ్, జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, రత్నం సమ్మిరెడ్డి, కొలిపాక నర్సింగరావు. చిప్పకుర్తి సదయ్య, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి, బొడ్డు అశోక్, రవికిరణ్, ఎనగంటి శంకర్రెడ్డి, సజ్జనపు స్వామి, మండల శ్రీనివాస్, చేరాలు, చిరుత లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి ఫిట్ సెక్రెటరీ మహబూబీ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సింగరేణి యాజమాన్యం తరపున నిర్వహించిన సన్మాన కార్యక్రమంకు సింగరేణి సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ గోపీకృష్ణ తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీలు నల్ల రమేష్, మహబూబీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు...

**కాటారం, మే 30, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గారెపల్లి గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ భక్తాంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం భారీ ఎత్తున ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సుఖశాంతులతో వర్ధిల్లాలని వారు స్వామివారిని వేడుకున్నారు. ఆయన నాయకత్వంలో మంథని నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత ముందుకు దూసుకెళ్లాలని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని అర్చకుల వేదమంత్రాల మధ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి సుగుణ, జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, మండల నాయకులు కొట్టే శ్రీహరి, చిదినెపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, కాటారం ఉప సర్పంచ్ కొండగొర్ల బాణయ్య, శకుంతల, జక్కిరెడ్డి, సమ్మిరెడ్డి, లచ్చిరెడ్డి, అంగజాల అశోక్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజ్ కుమార్, మల్లయ్య, ప్రభాకర్, మహేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యాన పంటల్లో అగ్నిప్రమాదాలను నివారించాలి

**–జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి మరియన్న**

**మహబూబాబాద్ రూరల్,మే30,ప్రభాతవార్త:**



ప్రతి సంవత్సరం ఉద్యాన పంటల్లో అగ్నిప్రమాదాలు జరిగిన నష్టం జరుగుతున్న నేపథ్యంలో రైతులు అగ్నిప్రమాదాల నివారణ చర్యటలను పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహబూ బాబాద్ జిల్లాలో 59,504ఎకరాల్లో ఉద్యాన, పట్టుపరిశ్రమ పంటలు సాగులో ఉన్నాయని వీటిలో ప్రధానంగా ఆయిల్‌ఫామ్, మామిడి, మిర్చి, కూరగాయలు, అరటి, జామ, బొప్పాయి, నిమ్మ, పూలు, మల్బారి సాగులో ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యానపంటల్లో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని తద్వారా బిందు సేద్య పరికరాలు కూడా అగ్నికి ఆహుతిఅవుతున్నాయన్నారు. రైతులు తప్పనిసరిగా నివారణ చర్యలు పాటిస్తే నష్టాల భారి నుండి తప్పించుకోవచ్చన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా ఉండాలన్నారు. తోట చుట్టూ ఫైర్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు ఆరు అడుగుల దూరంతో చుట్టూ ఎలాంటి ఎండిన ఆకులు, ఇతర వాటిని తీసేయాలన్నారు. కప్పటికప్పుడు కలుపును నివారించాలన్నారు. ప్రూనింగ్, కొమ్మ కత్తిరింపులు చేస్తూ కాయకోతను సులువుగా చేసుకోవాలన్నారు. తోటలలో అంతర పంటలు సాగుచేసుకోవాలని, పశుగ్రాసం పెంచాలన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి రైతులు నష్టాల పూర్తిగా తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కన్న కలలను సార్థకం చేసుకోవాలి

**గార్ల,మే30,ప్రభాతవార్త:**



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కన్న కలలను ఎంచుకున్న లక్ష్యాలను సార్థకం చేసుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరాంనాయక్ అన్నారు. మండలకేంద్రానికి చెందిన కోట శ్రీనివాస్ దంపతుల కుమారుడు వరుణ్ సందేశ్ ఈ సెట్ రాష్ట్రస్థాయి 80వ ర్యాంకు సాదించిన సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అతన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఆర్‌ఎంపిగా వైద్యవృత్తిలో సేవలందిస్తూ పేదరికంతో ఉన్నత చదువులకు ప్రొత్సహిస్తున్న బాబు తండ్రి శ్రీనివాస్‌ను అభినందించారు. పేద కుటుంబం కావడంతో బాల్యం నుండి ప్రభుత్వ మోడల్ స్కూళ్లలో చదువుతూ పదొవ తరగతిలో 9.8జీపిఏ సాదించి పాలిటెక్నిక్ డిప్లమా ఈసీఈలో మంచి మార్కులతో పూర్తి చేసిన వరుణ్ సందేశ్ ఇంజనీరింగ్ పూర్తి చేసి సివిల్స్ సాదించి సమాజానికి సేవలదించడం లక్ష్యమన్నారు. ఈసెట్ రాష్ట్రస్థాయి ర్యాంకు సాదించడం పట్ల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వెంకటరెడ్డి, ఝాన్సీ లక్ష్మి, బట్టు నాగరాజు, వెంకట్‌లాల్, శీలంశెట్టి రమేష్, గంగావత్ రాంసింగ్‌నాయక్, భూక్య రాంసింగ్‌నాయక్‌లు హర్షం వ్యకనతం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యుడు శ్రీనివాస్, హథిరాంనాయక్, చిన్ని, ఉపేందర్ రెడ్డి, సుధాకర్, చారి, శ్రీధర్, కృష్ణ, రమేష్, కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**–పద్మశాలి సంఘం హర్షం:**

కోట వరుణ్ సందేశ్ ఈసెట్ రాష్ట్రస్థాయి 80వ ర్యాంకు సాదించడం పట్ల పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు అలువాల రామకృష్ణ, సత్యవతి దంపతులు, కోట ఉత్తరయ్య, నర్సయ్య, శ్రీనివాస్, శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నాళ్ల లక్ష్మినర్సింహరావు

**మహబూబాబాద్ టౌన్,మే30,ప్రభాతవార్త:**



తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నాళ్ల లక్ష్మినర్సింహరావును నియమిస్తూ శనివారం హైద్రాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘానికి వివిధ హోదాల్లో పనిచేస్తూ మండల అధ్యక్షునిగా, జిల్లా అధ్యక్షునిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆర్యవైశ్యులను ప్రగతి పథంలో నడిపిస్తూ మండలంలో సభ్యత్వాలు పెరుగడానికి కృషిచేస్తూన్న నేపథ్యంలో నా సేవలను గుర్తించి రాష్ట్రకార్యదర్శిగా నియామకం చేయడం హర్షనీయం అన్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషిచేస్తానని తెలిపారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

**గార్ల,మే30,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామిని తక్షణమే నెరవేలని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఉద్యమకారులను గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లోపు ఉద్యమకారులను గుర్తించి వారికి అన్ని విధాల సహకరించాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మిలిటెంట్ పోరాటాల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ సమావేశంలో కట్టెబోయిన శ్రీనివాస్, వెంకన్న, శ్రీనివాస్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి...!

**బయ్యారం,ప్రభాతవార్త,మే 30:**



బయ్యారం మండలంలోని జంగ్గుతండా పంచాయతీ పరిధిలో చెవ్వు వీరమ్మ (70) వడదెబ్బతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా తీవ్ర ఎండ వేడి ఉక్కపోత తాళలేక వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతున్న వీరమ్మను శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించె క్రమంలో మార్గమధ్యలోనే మృత్యువాత పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

## జీలుగు విత్తనాల సాగుతో రైతులకు లాభాలు

**చిన్నగూడూరు,మే30,ప్రభాతవార్త:**



జీలుగు విత్తనాల సాగుతో రైతులు లాభాలు సాదించ్చవచ్చని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని విస్సంపల్లి గ్రామంలో సర్పంచ్ కరుణాకర్ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీలుగు పంట సాగు పద్ధతులు, పంటల మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, నేల సారాన్ని పెంపొందించే చర్యలు, పర్యావరణ పరిరక్షణ అంశాలను వివరించారు. పంట అవశేషాలను తగులపెట్టడం వలన నేలలోని పోషకాలు తగ్గిపోతాయని, వాయుకాలుష్యం పెరుగడం, ఉపయోగకర సూక్ష్మజీవులు నశించడం జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, రైతులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యానికి ఈ 12 ఏళ్ల పాలనే పునాది

**బీజేపీ మండల కార్యదర్శి శ్రీనివాస్ రావు**



**బయ్యారం,ప్రభాత వార్త,మే 30.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పదవీకాలంలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా సందర్భంగా తుమ్మల శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేశారు.2014లో మోదీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.గత 12 సంవత్సరాలలో సంక్షేమ ఆధారిత పాలన,సమర్థవంతమైన పారదర్శక యంత్రాంగాలు, ప్రపంచ వేదికపై దేశం యొక్క పెరుగుతున్న దౌత్యపరమైన ప్రభావానికి మోదీ ఘనత పొందారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత 12 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంఖసబ్ కా సాథ్,సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్,సబ్ కా ప్రయాస్ఖఅనే సూత్రాల ఆధారంగా,పౌరుల అభ్యున్నతి కోసం అనేక ప్రజోపయోగ కార్యక్రమాలను చేపట్టింది.పేదలు,మధ్యతరగతి ప్రజల సంక్షేమం నుండి మహిళలు,రైతులు, యువత సాధికారత వరకు,మోదీ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల బాగోగులు చూసుకుంది. అదేవిధంగా ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, వ్యాపార సౌలభ్యం,జీవన సౌలభ్యంపై దృష్టి సారించిందన్నారు.

## ఘనంగా సీఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గార్ల,మే30,ప్రభాతవార్త:** సెంట్రల్ ఇండియా ట్రేడ్ యూనియన్ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కులు కాపాడడం కోసం కనీస వేతన చట్టం అమలు కోసం 1970మే30న సిఐటియు ఏర్పడిందన్నారు. నాటి నుండి నేటి వరకు రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 44కార్మిక చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్‌లుగా కుదించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. కార్మిక చట్టాలను అవలంభించకుండా సమైక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దాసు, కిరణ్, శేఖర్, నరేష్, శ్రీనివాస్, రామ్‌చరణ్, ప్రేమ్‌చంద్, వేణుగోపాల్, రాజశేఖర్, ప్రభాకర్, అరవింద్, కొండమ్మ, సుమతి, రాజేష్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సారాయిపై పోలీసుల ఉక్కుపాదం

**మరిపెడ,మే30,ప్రభాతవార్త:**



మండలంలోని కోటియాతండా గ్రామపంచాయతీ పరిధిలోని చౌలతండా, జాల్‌తండా, అర్లగడ్డతండాల్లో మరిపెడ పోలీసులు సీఐ ఎల్.పవన్ కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 50లీటర్ల అక్రమ సారాయి, 4క్వింటాళ్ల బెల్లం, 50కిలోల పటికను స్వాదీనం చేసుకున్నారు. అలాగే సారాయి తయారికి సిద్దంగా ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. అదేవిధంగా సరైన పత్రాలు లేని పది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో మరిపెడ ఎస్సై గంద్రాతి సతీష్, చిన్నగూడూరు ఎస్సై కుశకుమార్‌తో, పాటు 25మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ సారాయి తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు అయ్యగారిపల్లి రైతులు

### ఘన జీవామృతం తో నేలకు జీవం

*ఇనుగుర్తి, మే 30, ప్రభాతవార్త:*



జీవన్ ఆధార్ సొసైటీ, డాక్టర్ సాక్రు బాయి ఆధ్వర్యంలో అయ్యగారిపల్లిలో ఘన జీవామృతం తయారీపై అవగాహన సదస్సు జరిగింది. ఈ శిక్షణలో గ్రామ రైతులు కాంతమ్మ, మోయినమ్మ, మాధవి, పద్మ, మల్లయ్య తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భూసారాన్ని, మిత్ర సూక్ష్మజీవులను వృద్ధి చేసే ఈ సేంద్రీయ ఎరువు తయారీకి 100 కిలోల ఆవు పేడ, తడపడానికి సరిపడా గోమూత్రం, 12 కిలోల బెల్లం, 12 కిలోల పప్పుధాన్యాల పిండి, కిలో పుట్టమట్టి అవసరం. పేడపై ఈ మిశ్రమాన్ని గోమూత్రంతో బాగా కలిపి, పిడకలుగా తట్టి కేవలం నీడలో మాత్రమే ఆరబెట్టాలి. పూర్తిగా ఎండిన తర్వాత పొడి చేసి గోనె సంచుల్లో 6 నెలల వరకు పాడవకుండా నిల్వ ఉంచుకోవచ్చు. ఎకరానికి 400 కిలోల చొప్పున భూమిలో చల్లడం లేదా వేర్ల వద్ద వేయడం ద్వారా మొక్కల పెరుగుదల, దిగుబడి అద్భుతంగా ఉంటుందని నిపుణులు వివరించారు. ఖర్చులేని ఈ పర్యావరణహిత విధానం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## దాహ నివారణ సేవ' శీతల మజ్జిగ పంపిణీ. .

### .కొమ్మాల అంగడిలో .. ((

### అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

*గీసుగొండ మే 30 ప్రభాతవార్త*

ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న ఈ సమయంలో, రైతులు, పశువుల వ్యాపారులు, ప్రయాణికులకు చల్లని ఉపశమనం కల్పించుటకు, అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత 'శీతల మజ్జిగ పంపిణీ' కార్యక్రమం కొమ్మాల అంగడి ప్రాంగణంలో ఘనంగా



జరిగింది. నాయకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది. దాదాపు 4,500 మందికి పైగా రైతులు, పశువుల వ్యాపారులు ప్రయాణికులకు ఉచితంగా శీతల మజ్జిగ పంపిణీ చేసి, ఎండ వేడి నుండి ఉపశమనం కల్పించారు. ఈ కార్యక్రమం గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ చేతుల మీదుగా జరగడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, దశ్రుతండ సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి, మాజీ సర్పంచ్ దౌడు బాబు, నాయకులు మదాసి రాంబాబు, తుప్పరి వికాస్, దౌడు సునీల్ , పాకనాటి మధు, బోయ అశోక్, దౌడు రాజేష్, హార్జ్య తండా హరి నాయక్, దశ్రు తండా బాదావత్ లాల్ సింగ్, మరియు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వేసవి మొదలైన నాటి నుండి కొనసాగిస్తున్నట్లు వేసవికాలం చివరి వరకు కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందని స్థానికులు అభినందించారు.

## ఘనంగా హెడ్ కానిస్టేబుల్ పరుపాటి మైబు రెడ్డి పదవీ విరమణ మహోత్సవం

### మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో ఆత్మీయ వీడ్కోలు

### తరలివచ్చిన ఇనుగుర్తి గ్రామస్తులు, బంధుమిత్రులు

*ఇనుగుర్తి, మే 30, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో హెడ్ కానిస్టేబుల్ గా సుదీర్ఘకాలం పాటు నిష్కళంకమైన సేవలు అందించిన పరుపాటి మైబు రెడ్డి శనివారం నాడు పదవీ విరమణ పొందారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అధికారుల, తోటి ఉద్యోగుల మన్ననలు పొందిన ఆయనకు ఆర్టీసీ డిపో వద్ద తోటి కార్మికులు, అధికారులు ఘన వీడ్కోలు పలికారు. మైబు



రెడ్డి స్వగ్రామమైన ఇనుగుర్తి నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామస్తులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల నడుమ ఈ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగింది. తన సుదీర్ఘ వృత్తిపరమైన ప్రస్థానంలో ఆయన సంస్థకు అందించిన విశేష సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆత్మీయంగా జ్ఞాపికను అందజేశారు. ఈ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ ప్రముఖులు, సన్నిహితులైన పరుపాటి యాకూబ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, నారాయణ, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, బొబ్బిలి మహేందర్ రెడ్డి, కందునూరి వెంకటేశ్వర్లు, అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, గుజ్జునూరి వెంకన్న, నాళ్ళ సుధాకర్ తదితరులు హాజరై మైబు రెడ్డికి తమ హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్మిక హక్కుల సాధనకై సమరశంఖం

### ఇనుగుర్తిలో ఘనంగా సీఐటీయూ 57వ ఆవిర్భావ వేడుకలు

### అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన మండల కార్యదర్శి జల్లె జయరాజు

*ఇనుగుర్తి, మే 30, ప్రభాతవార్త:*

కార్మికులు, రైతులు, శ్రమజీవుల పక్షాన దశాబ్దాలుగా రాజీలేని పోరాటాలు చేస్తున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు పాల్గొని కార్మిక సంఘం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆవిర్భావం నుంచి నేటి వరకు బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారంలో సీఐటీయూ ఎప్పుడూ ముందంజలో ఉందన్నారు. కనీస వేతన చట్టాలను గాలికొదిలేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను నిలువునా శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దశాబ్దాల తరబడి రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం నాలుగు ఖిలేబర్ కోడ్ఖిలుగా మార్చి, కార్మికులను కార్పొరేట్ శక్తులకు కట్టుబానిసలుగా మారుస్తోందని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి, ఆ నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ప్రతి కార్మికుడికి నెలకు రూ.26,000 కనీస వేతనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ వైద్య సౌకర్యాలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో కార్మిక హక్కుల రక్షణ, వేతనాల పెంపు కోసం జరిగే పోరాటాలకు యావత్ కార్మికలోకం సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు గుజ్జునూరి యాకయ్య, బి.వి.లక్ష్మి ్మ, పూజారి పద్మ, గుజ్జునూరి లలిత, కౌటం మంజుల, బాలు, వీరమ్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నెట్టుకొస్తున్నారు

### భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్

*నర్సింహులపేట,మే30 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీలకు రాష్ట్ర వాటా లేకుండా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నెట్టుకొస్తున్నారని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలు జరిగి ఐదు నెలలు గడిచినా నేటికి రాష్ట్ర ప్రభుత్వం వాటా చిల్లి గవ్వ రాలేదన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులే పారిశుద్ధ కార్మికులకు నరిపోతంన్నాయంని, రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నెట్టుకొస్తున్నారన్నారు. దాన్యం కొనుగోలులో కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్రాల్లోనే రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నా కాంటాలు వేయకుండా గన్ని సంచులు ఇవ్వకుండా జాప్యం చేస్తూ ధాన్యాన్ని పూర్తిగా తరలించడం లేదని విమర్శించారు. వర్షం పడితే తమ పంట తడిచిపోతుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రైతుల గోస సర్కారుకు కనిపించడం లేదని. మండిపడ్డారు. రైతులను సంఘటితం చేసి భాజపా తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.



## ఇల్లంద లో అంగన్‌వాడీ బడిబాట -

### చిన్నారులకు అక్షరాభ్యాసం

*వర్ధన్నపేట మే 30 ప్రభాత వార్త*

మన ఊరు మన అంగన్‌వాడీ నినాదంతో వర్ధన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇల్లంద గ్రామంలో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల అక్షరాభ్యాస మహోత్సవం గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా విచ్చేసిన ఇల్లంద సర్పంచ్ బేతి సాంబయ్య , చిన్నారులకు స్లేటు, బలపాలను అందజేసి శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య అందుతుందని , తల్లిదండ్రులందరూ తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం అంగన్‌వాడీ కేంద్రాలలోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో చిన్నారులు, తల్లులు , అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ ప్లకార్డులతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సిడిపిఓ డేబోరా, పంచాయతీ కార్యదర్శి శంకర్రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు , గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ యువ నాయకులు

వర్ధన్నపేట/మే 30 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామానికి చెందిన గద్దం సాయిలు అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ



నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, మానవతా దృక్పథంతో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, సాంస్కృతిక సేవా కళాకారుడు బిర్రు సురేందర్, వార్డు సభ్యులు మరిపట్ల ప్రశాంత్, ఆరెల్లి నాగరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బిర్రు చంద్రయ్య, బిర్రు గోపాల్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

గూడూరు, మే 30, ప్రభాతవార్త

చెరువు శిఖంలో ఉన్న తమ పట్టా భూముల నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గూడూరు శివారు తాళ్ల తండాకు చెందిన గిరిజన రైతులు డిమాండ్ చేశారు ఈ మేరకు శనివారం ప్ల కార్డులు ప్రదర్శిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి తహసిల్ కార్యాలయం వరకు తరలి వెళ్లి అక్కడ డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.



తమకు న్యాయం చేయాలంటూ నినదించారు. ఈ సందర్భంగా తాళ్ల తండావాసులు మాట్లాడుతూ కొత్త కుంట కింద ఉన్న తమ పట్టా భూముల్లో స్థానిక జెసిబి యజమానులు అక్రమంగా తవ్వకాలు జరిపి మట్టిని తరలిస్తున్నారని ఈ విషయంపై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మట్టి తరలింపును అడ్డుకున్న తమపై జెసీబీ యజమానులు దాడికి దిగి దుర్భాషలాడారని ఆరోపించారు. చెరువు మట్టి తరలింపు పై గత నెల తహసిల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా చెరువు మట్టి తవ్వకాలను నిలిపివేయాలని, తమపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తాళ్ల తండా గిరిజన రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లాలు, బాలు,రామకృష్ణ,లాల్ సింగ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ లో ఘనంగా నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ అవగాహన సభ..

గీసుగొండ ప్రభాతవార్త.

ఈరోజు గీసుగొండ మండలంలోని మచ్చపూర్ గ్రామంలో పౌర హక్కుల అవగాహన కార్యక్రమం సర్పంచ్ గోడ కుంట్ల మానస ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగాగీసుకొండ ఆర్ ఐ సాంబయ్య, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు దళిత రత్న నమిండ్లచిన్నస్వామిగ్రామ ఉపసర్పంచ్ఆలేటి అనూష పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ,"బోధించు, సమీకరించు, పోరాడు" అనే గొప్ప నినాదంతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహానుభావుడని కొనియాడారు. గ్రామంలో విస్తరిస్తున్న గంజాయి, డ్రగ్స్, గుడుంబా వంటి చెడు అలవాట్ల కారణంగా యువత దారి తప్పి తల్లిదండ్రులకు కన్నీరు మిగుల్చుతున్న పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై తక్షణమే అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను సరైన మార్గంలో నడిపించే ప్రత్యేక ప్రోగ్రాం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.గీసుకొండ ఎస్సై విజయరాజ్ మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా సమాన అవకాశాలు కల్పించిన డాక్టర్ అంబేద్కర్ కి మనమందరం రుణపడి ఉండాలని తెలిపారు. చదువు ద్వారా ప్రశ్నించే తత్వం పెరుగుతుందని, నేటి సమాజంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి అనేక మంది ప్రజాప్రతినిధులు రిజర్వేషన్ ద్వారానే ఎదిగారని స్పష్టం చేశారు.దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి మాట్లాడుతూ,పౌర హక్కుల దినోత్సవ సభలు కేవలం ఎస్సీ/ఎస్టీ వాడల్లోనే కాకుండా నిత్యం రద్దీగా ఉండే కూడళ్లలో కూడా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ/ఎస్టీలపై జరుగుతున్న దాడుల వల్ల చివరికి నష్టపోయేది మొత్తం సమాజమేనని పేర్కొన్నారు.కుల భేదాలను మర్చిపోయి "మేము–మీరు" అనే భావనను విడిచిపెట్టి అందరం ఒక్కటిగా ఆలోచిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, అప్పుడు జిల్లా స్థాయి గుర్తింపు, ప్రభుత్వ నిధులు లభించి గీసుకొండ మండలం లోని మచ్చాపూర్ ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సునీత, కారోబార్,గ్రామ వార్డు మెంబర్లు ఎస్ శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, భాస్కర్, ఎం రాధిక, గ్రామ పెద్దలు,, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేశారు.అనంతరం సర్పంచ్ బోడకుంట్ల మానస గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి చిన్నారులతో మాట్లాడి వారి చదువు, ఆరోగ్యం, పోషణపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో విద్య, ఆరోగ్యం, పిల్లల సంక్షేమానికి తమ పాలనలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.స్థి.ఈరోజు గీసుకొండ మండలంలోని మచ్చపూర్ గ్రామంలో నీ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సభను నూతన గ్రామ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ గారి అధ్యక్షతన నిర్వహించారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాగీసుకొండ ళి। సాంబయ్య గారు,లీళిశిలీగిలీ రాష్ట్ర నాయకులు,వరంగల్ జిల్లా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ !! మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత రత్న శ్రీ నమిండ్ల చిన్నస్వామి గారు,గ్రామ ఉపసర్పంచ్ శ్రీ ఆలేటి అనూషగారు, విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా గ్రామ నూతన సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ గారు మాట్లాడుతూ,.. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే మహానినాదంతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఒక మహానుభావుడు అని కొనియాడారు.అదేవిధంగా గ్రామంలో విస్తరిస్తున్న గంజాయి, డ్రగ్స్, గుడుంబా వంటి చెడు అలవాట్ల కారణంగా 17 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత దారి తప్పి తల్లిదండ్రులకు కన్నీరు మిగుల్చుతున్న పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై తక్షణమే అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను సరైన మార్గంలో నడిపించే ప్రత్యేక ప్రోగ్రాం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గీసుకొండ ఎస్సై విజయరాజ్ గారు మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా సమాన అవకాశాలు కల్పించిన డాక్టర్ అంబేద్కర్ గారికి మనమందరం రుణపడి ఉండాలని తెలిపారు. చదువు ద్వారా ప్రశ్నించే తత్వం పెరుగుతుందని, నేటి సమాజంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి అనేక మంది ప్రజాప్రతినిధులు రిజర్వేషన్ ద్వారానే ఎదిగారని స్పష్టం చేశారు. దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి గారు మాట్లాడుతూ,పౌర హక్కుల దినోత్సవ సభలు కేవలం ఎస్సీ/ఎస్టీ వాడల్లోనే కాకుండా నిత్యం రద్దీగా ఉండే కూడళ్లలో కూడా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ/ఎస్టీలపై జరుగుతున్న దాడుల వల్ల చివరికి నష్టపోయేది మొత్తం సమాజమేనని పేర్కొన్నారు.కుల భేదాలను మర్చిపోయి "మేము–మీరు" అనే భావనను విడిచిపెట్టి అందరం ఒక్కటిగా ఆలోచిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, అప్పుడు జిల్లా స్థాయి గుర్తింపు, ప్రభుత్వ నిధులు లభించి గీసుకొండ మండలం లోని మచ్చాపూర్ ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీ దిబీ, సునీత,, గ్రామం వార్డు మెంబర్లు ఎస్ శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, భాస్కర్, ఎం రాధిక, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు,,గ్రామ కరోబార్ ఎండి యువకులు, మహిళలు,రవి, అంగన్వాడి టీచరూలు,త్రఅధిక సంఖ్యలో పాల్గొనిరమా తార,తీ శిరీష,లీ నిర్మల,గ్రామ ఈ సభను విజయవంతం చేశారు,కార్యక్రమం అనంతరం గ్రామ నూతన సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ గారు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి చిన్నారులతో మాట్లాడి వారి చదువు, ఆరోగ్యం, పోషణపై వివరాలు తెలుసుకున్నారు. పిల్లలతో కొంత సమయం గడుపుతూ ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో విద్య, ఆరోగ్యం, పిల్లల సంక్షేమానికి తమ పాలనలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ పెద్దలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు







## ఐదు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు

గూడూరు, మే 30, ప్రభాతవార్త

మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి అడపు సుజాత తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం నుండి తల్లిదండ్రులకు ఉపశమనం కలిగించడం, ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాల, అప్పరాజుపల్లి, కొల్లాపురం, రాజనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలు, గూడూరు ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. 3 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రీ ప్రైమరీ తరగతులకు ప్రవేశం ఉంటుందని, కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా ఆటపాటల ద్వారా విద్యాబోధన చేసే విధంగా పాఠ్యాంశాలను రూపొందించారని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులందరూ ఉపయోగించు కోవాలని ఎంఈఓ కోరారు.

## ఎంపీ సహకారంతో సీఎంఆర్ఎఫ్ సాయం

గూడూరు, మే 30, ప్రభాతవార్త

మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో పలువురికి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరైనట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ లు తెలిపారు. ఆరోగ్యంతో కార్పొరేట్ వైద్యం



పొందిన పేద కుటుంబాల వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎంపీ సహకారంతో మంజూరు చేయించడం జరిగింది అని తెలిపారు. మండలంలోని రాజనపల్లి గ్రామానికి చెందిన గద్దం ఎల్లయ్య రూ.41500, బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన కడమంచి వెంకన్నకు రూ.48 వేలు, మోటపోతుల విజయకు రూ.14 వేలు, గుండెంగ గ్రామానికి చెందిన బోడ పద్మకు రూ.27500లు, పొనుగోడుకు చెందిన పోతరాజు పెద్ద వీరయ్యకు రూ. 44 వేలు, మూడుగుడిసెలతండాకు చెందిన ఆంగోతు అఖిలకు రూ.19500లు, పడమటితండాకు చెందిన గుగులోతు కిషన్ కు రూ.8 వేలు, గూడూరుకు చెందిన భాషిపాక నవీన్ కు రూ.17500లు, గాజులగట్టుకు చెందిన కుండె కట్టయ్యకు రూ.47 వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైనట్లు తెలిపారు. కాగా సదరు లబ్ధిదారులకు శనివారం గూడూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కులను వీరు అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్ల విష్ణు, హెచ్ శివకృష్ణ, కుమారస్వామి, కిషన్, బిక్షపతి, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న,మాజీ,శాసనసభ్యులు,అరూరి.రమేష్

కాజిపేట్ మండల్ మే30(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామానికి చెందిన గొట్టె రాకేష్ తండ్రి రామనాథం దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## మండల అధికారుల సమన్వయ లోపం..

## రెండు గ్రామాల ప్రజలకు శాపం..

మానకొండూర్,ప్రభాతవార్త:

మానకొండూరు మండలంలోని వెల్ది, లక్షీ ్మపూర్ గ్రామాల ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలి బీభత్సవానికి విద్యుత్ స్తంభాలు, భారీ చెట్లు విరిగి నేలమట్టమైన విషయం తెలిసిందే. నాలుగు రోజులుగా ప్రధాన రహదారిపై రాకపోకలు, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆర్ అండ్ బి అధికారులు, ట్రాన్స్కో అధికారులు సమన్వయ లోపంతో ఒకరిపై మరొకరు శాడీలు చెప్పుకుంటూ నిరక్ష ్యంగా వ్యవహా రించడం ప్రజలకు శాపంగా మారింది. స్థానిక ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. ఐదు రోజులు గడుపుతున్న ఆర్ అండ్ బి అధికారులు క్షేత్రస్థాయిలోకి వచ్చి చూసిన దాఖలాలు లేవని, నాలుగు రోజులుగా మీటింగ్ ల పేర్లతో సమాధానం చెప్పుకుంటూ దాటవేస్తున్నారని పలు గ్రామాల అధికారుల పనితీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పట్ల, ఉద్యోగ విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించే మండలాధికారుల పై శాఖ పరమైన చర్యలను జిల్లా అధికారులు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు మండలంలో ఉన్నారా.. ఉంటే ప్రజా సమస్యలపై పరిష్కార కోసం క్షేత్రస్థాయిలోకి రానప్పుడు వారు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అని విమర్శలు వినిపిస్తున్నాయి.

## యువకుడి నిజాయితీకి హ్యాట్సాఫ్:

మానకొండూర్, ప్రభాతవార్త :




మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన గడ మల్ల నవీన్ అనే యువకుడు మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నాడు. రైస్ మిల్ కు వెళ్తుండగా కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై నగదు కలిగిన బ్యాగు రోడ్డుపై దొరకగా దొరికిన బ్యాగును పోలీసులకు అప్పగించాడు. బ్యాగులో రు. 9700 నగదు, విలువ కలిగిన ఇతర వస్తువులు అందులోనే ఉన్నాయి. బ్యాగును పోగొట్టుకున్న బాధితుడు కరీంనగర్ పట్టణం చైతన్యపురి కి చెందిన చింతల భువనేష్ కు పోలీసులు బ్యాగు నగదును అప్పగించారు. దీంతో యువకుడు నవీన్ నిజాయితీకి పలువురు అభినందిస్తున్నారు.

## చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

అంగన్వాడి పిల్లలకు యూనిఫాంల పంపిణీలో
సర్పంచ్ దివ్య సుధాకర్



ర్యామగిరి ప్రభాతవార్త

చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొండవేన దివ్యా సుధాకర్ అన్నారు. శనివారంరామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు స్కూల్ యూనిఫాంలను ఆమె పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ చిన్నారుల విద్యాభివృద్ధికి మరియు వారి సంక్షేమం కోసంగ్రామపంచాయతీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అంగన్వాడి దశ నుంచే పిల్లల్లో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యూనిఫామ్ లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అంగన్వాడి పిల్లలకు యూనిఫాంలను అందజేసి వారి విద్యాభివృద్ధికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాసం సతీష్ , అంగన్వాడి సూపర్వైజర్ రజిత, అంగన్వాడి టీచర్లు భద్రపు

## వరి కొయ్య కాలు కాల్చడం పర్యావరణానికి ముప్పు

వరి కొయ్య కాలు కాల్చితే జరిమానా తప్పదు

మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త




వరి కొయ్యకాలును కాల్చడం ద్వారా పర్యావరణానికి ముప్పని, వరి కొయ్య కాలు కాల్చితే జరిమానా తప్పదని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. శనివారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో, గ్రామ సర్పంచులు, కార్యదర్శులు కు వరి కొయ్యకాలు కాల్చివేత ద్వారా జరిగే అనర్ధాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ వరిలో కొయ్య కాలు కాల్చడం ద్వారా పర్యావరణానికి ఇబ్బంది కలగడమే కాకుండా భూమిలో మేలు చేసే సూక్ష ్మజీవులు చనిపోవడం జరుగుతుందని మరియు ఎలక్ట్రిక్ వైర్లు స్టార్టర్లు కాలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు వరి కొయ్య కాలు ను కాల్చకుండా భూమిని కల్టివేటర్ తో చదును చేసి తరువాత నీరు పెట్టి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్టు డికంపోజర్ వాడడం ద్వారా 15 రోజుల్లో వరి కొయ్య కాలు మురిగి ,సేంద్రియ పదార్థంగా మారి ,భూమికి అధిక సేంద్రియ కర్బనాన్ని అందించే అవకాశం ఉందని తెలిపారు .అదేవిధంగా వరి కొయ్య కాలు కాల్చడం ద్వారా ఐదు వేల నుండి 25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. తాసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ వరి కొయ్య కాలు కాల్చకుండా, కొయ్య కాలును మురగబెట్టి, రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించాలని తెలిపారు వరి కొయ్య కాలు కాల్చడం ద్వారా నిప్పు అంటుకొని గ్రామాలు తగలబడే అవకాశం ఉంది కాబట్టి రైతుల ఎవరూ ఆ విధంగా చేయకూడదని తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు కూడా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, రైతులు కొయ్యకాలు నిప్పు పెట్టకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, ఏ ఈ ఓ లు, నవీన్, అరవింద్, మోనిక, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో కనీస మద్ధతు ధర చట్టాన్ని చేయాలి

గార్ల,మే30,ప్రభాతవార్త:

డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల మేరకు వ్యవసాయ పంటలకు మద్ధతు ధర కల్పిస్తామని హామి ఇచ్చి ఇప్పుడు అరకొర ధరలను ప్రకటిస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఏఐకేఎంఎస్ నాయకులు ముండ్ల రంగారావు, గౌని మల్లేశ్‌లు విమర్శించారు. ఎస్‌కేఎం పిలుపు మేరకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మద్దివంచ గ్రామంలో మద్ధతు ధర జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరలు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేవన్నారు. కనీస మద్ధతు ధరలు ప్రకటించి ప్రైవేట్ వ్యాపారుల ఇష్టాఇష్టాలకు ప్రభుత్వం వదిలివేస్తుందన్నారు. తక్షణమే పార్లమెంట్‌లో కనీస మద్ధతు ధర చట్టాన్ని చేసి రైతులు పండించిన అన్ని పంటలను మద్ధతు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులను ఆపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, బోలేశా, మౌలానా, శ్రీను, ఐలయ్య, రోశయ్య, మల్లేశ్, ఎం.మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మంథని ప్రభాతవార్త :



ఐటీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మంథని పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు పేరుతో అర్చనలు చేశారు. అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తా లో బానసంచాలు కాల్చి, భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు, సిబ్బందికి పండ్ల పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని మున్సిపాలిటీలో భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మంథని బస్టాండ్ లో ప్రయాణికులకు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఎండలు మండిపోతున్న వేళ ప్రజలకు, ప్రయాణికులకు ఊరట కలిగించేందుకు సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న ఆధ్వర్యంలో మార్కెట్లో కేక్ కట్ చేసి, రైతులకు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండలం లోని గాజులపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని మున్సిపాలిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మాజీ ఏఎంసి చైర్మన్ అజీమ్ ఖాన్, కౌన్సిలర్లు లైసెట్టి రజిత, ఎరుకల స్రవంతి రమేష్ తో పాటు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టాటా ట్రాలీ ద్విచక్ర వాహనం ఢీ

–ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

బయ్యారం,మే30,ప్రభాతవార్త:



బయ్యారం మండలం కోటగడ్డ చెరువు మార్గంలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కోటగడ్డ నుండి చెరువు ముందు కొత్తగూడెం వెళ్తున్న టాటా ట్రాలీ వాహనం కోటగడ్డకు వస్తున్న బైక్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో పట్టాభి సాంబయ్య(62) ఎడమ కాలు ఫ్రాక్చర్ కాగా పూలిపాటి మోహన్‌రావుకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా బయ్యారం అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీను, పైలెట్ అశోక్‌లు వెంటనే సంఘటనా ప్రదేశానికి చేరుకొని గాయపడిన వారికి ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడ్డ ఇద్దరు వ్యక్తులు కోటగడ్డ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

# భక్తి వెల్లువలో కాళేశ్వరం





## ప్రభాత వార్తతో పంచుకున్న పుష్కర అనుభూతులు...

**కాళేశ్వరం(పలిమెల), మే 30, ప్రభాతవార్త**

చదువుల తల్లి సరస్వతి నది అంత్య పుష్కరాలు అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా సాగుతున్నాయి. గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోతోంది. పుష్కరాల కోసం ప్రభుత్వం, వివిధ శాఖలు చేసిన ఏర్పాట్లపై భక్తులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రంలో కల్పించిన సౌకర్యాలు, ఆధ్యాత్మిక విశేషాలపై వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రభాత వార్త ప్రతినిధితో పంచుకున్న మనోగతాలు వారి మాటల్లోనే...



### ఘాట్ల వద్ద అద్భుత ఏర్పాట్లు.... ఇంత క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు ఎక్కడా చూడలేదు!.



గతంలో పుష్కరాలకు వెళ్తే ఘాట్ల వద్ద విపరీతమైన తోపులాట ఉండేది. కానీ ఈసారి సరస్వతి పుష్కరాల్లో ఘాట్ల వద్ద ఏర్పాట్లు చాలా బాగున్నాయి. నదిలోకి దిగేందుకు మెట్లు, రక్షణ కంచెలు పక్కాగా నిర్మించారు. వృద్ధులు, మహిళలు ఇబ్బంది పడకుండా ప్రత్యేక లైన్లు పెట్టడం వల్ల ఎలాంటి తొందరపాటు లేకుండా ప్రశాంతంగా పుణ్యస్నానాలు ఆచరించగలిగాం. గడియారం పల్లవిశ్రీహరి. (టి.ఎన్.జి.ఓ జిల్లా అధ్యక్షులు మంచిర్యాల.)

### నవరత్నమాల హారతి.. కనుల పండు!... గోదావరి మాతకు ఇచ్చిన హారతి చూసి తరించిపోయాం....



సాయంత్రం వేళ నదీ తీరాన నిర్వహించిన ఖినవరత్నమాల హారతిఖి కార్యక్రమం నా జీవితంలో మర్చిపోలేను. ఆ వేద మంత్రాల ఘోష, రంగురంగుల వెలుగులతో కూడిన హారతుల కాంతులు నదిపై ప్రతిబింబిస్తుంటే సాక్షాత్తూ కైలాసం దిగివచ్చిందా అన్నట్లు అనిపించింది. ఈ దివ్యమైన దృశ్యాన్ని చూడటం మా పూర్వజన్మ సుకృతం. డి. మంజుల. (అసరేల్లి మహారాష్ట్ర)

### కనువిందు చేసిన తెప్పోత్సవం... నీటిపై తేలియాడే హంసవాహనం అద్భుతం...

పుష్కరాల్లో తెప్పోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాత్రి వేళ సర్వాంగ సుందరంగా అలంకరించిన హంస వాహనంపై స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తుంటే నయనానందకరంగా అనిపించింది. బాణసంచా వెలుగులు, నది నీటి అలల మధ్య ఆ తెప్ప సాగిపోతుంటే భక్తులందరూ భక్తిపారవశ్యంతో జయజయధ్వానాలు చేశారు. లింగంపల్లి కిరణ్ రావు (సుబ్బక్కపల్లి)

### మన సంస్కృతిని ప్రతిబింబించిన సాంస్కృతిక కార్యక్రమాలు... ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచారు....



కేవలం స్నానాలు, దర్శనాలే కాకుండా సాయంత్రం వేళల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. క్లాసికల్ డాన్సులు, హరికథలు, కూచిపూడి నృత్యాలు, భక్తి సంకీర్తనలు మన సంస్కృతిని ప్రతిబింబించాయి. పుష్కరాల ఆధ్యాత్మిక వాతావరణానికి ఈ ప్రదర్శనలు మరింత శోభను తెచ్చాయి. ఓదెలు (హైదరాబాద్)

### ఆర్ డబ్ల్యూ ఎస్ చలివేంద్రాలు.. దాహార్తిని తీర్చిన వైనం... ఎండ వేడిని మర్చిపోయేలా చల్లని నీరు అందించారు....

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ.. గ్రామీణ నీటి సరఫరా (ఖిజూళీ) శాఖ వారు ప్రతి ఘాట్ వద్ద, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు భక్తులకు పెద్ద దిక్కయ్యాయి. కేవలం మంచినీరే కాకుండా కొన్ని చోట్ల మజ్జిగ కూడా అందించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఎక్కడా నీటి కొరత లేకుండా నిరంతరం సరఫరా చేశారు. జినీకాంత్ రెడ్డి (ఆదిలాబాద్)

### తాత్కాలిక మరుగుదొడ్లు.. పారిశుధ్య నిర్వహణ భేష్!... మహిళలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది....

సాధారణంగా ఇంత పెద్ద సంఖ్యలో జనాలు వచ్చే చోట పారిశుధ్యం పెద్ద సమస్య అవుతుంది. కానీ ఇక్కడ ఘాట్ల పరిసరాల్లో, పార్కింగ్ స్థలాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు మొబైల్ టాయిలెట్స్ భారీగా ఏర్పాటు చేశారు. నిరంతరం పారిశుధ్య కార్మికులు వాటిని శుభ్రం చేస్తూ కనిపించారు. మహిళలకు ఇబ్బంది లేకుండా బట్టలు మార్చుకునే గదులు కూడా చక్కగా నిర్వహించారు. ములమ్మ (రొయ్యలపల్లి ఆంధ్రప్రదేశ్)

### సరస్వతి అమ్మవారి భారీ సెట్.. అద్భుత శిల్పక!... సాక్షాత్తూ అమ్మవారే భువికి దిగివచ్చినట్లుంది.....

సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ సరస్వతి అమ్మవారి సెట్ (నమూనా) ఈ పుష్కరాలకే హైలైట్ అని చెప్పవచ్చు. ఆ శిల్పకళా నైపుణ్యం, లైటింగ్ అమరిక అద్భుతంగా ఉన్నాయి. ఘాట్ వద్దకు రాగానే ఆ భారీ సెట్ భక్తులలో భక్తి భావాన్ని, ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ప్రతి ఒక్కరూ అక్కడ సెల్ఫీలు దిగుతూ ఆనందపడుతున్నారు. మానస (కౌటాల, ఆసిఫాబాద్)




### దేవాలయంలో పక్కా ఏర్పాట్లు...



వేలాది మంది భక్తులు వస్తున్నా, ప్రధాన దేవాలయంలో దర్శనాల ఏర్పాట్లు చాలా పకడ్బందీగా చేశారు. క్యూ లైన్లలో నీడ కోసం పందిళ్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఎంత రద్దీ ఉన్నా దర్శనం త్వరగానే పూర్తయింది. ప్రసాదం కౌంటర్లు ఎక్కువగా పెట్టడం వల్ల ఎక్కడా తోపులాట జరగలేదు. స్వచ్ఛంద సేవకులు, పోలీసులు నిరంతరం భక్తులకు మార్గదర్శనం చేస్తూ సేవలు అందించడం అభినందనీయం. కర్నకంటి లాస్య. (జగిత్యాల)

### పిల్లల కోసం గేమ్ జోన్లు.. భలే సరదా!... పిల్లలు అస్సలు బోర్ ఫీల్ అవ్వలేదు!...

పుష్కరాలకు పిల్లలను తీసుకురావాలంటే కాస్త భయపడ్డాం. కానీ సరస్వతి ఘాట్ వద్ద పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గేమ్ జోన్లు మాకు పెద్ద ఊరటనిచ్చాయి. పెద్దలు పూజలు, స్నానాలు ముగించుకునే లోపు పిల్లలు అక్కడ రకరకాల ఆటలు ఆడుకుంటూ సుమారు 2 గంటల పాటు ఎంతో ఆనందంగా గడిపారు. ఇది చాలా మంచి ఆలోచన. పెంటి శ్యాం సింధూ

### ఐకేపీ స్టాల్స్.. స్థానిక ఉత్పత్తుల ప్రదర్శన... మహిళా సంఘాల ఉత్పత్తులు చాలా బాగున్నాయి...

పుష్కర ప్రాంగణంలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ చాలా ఆకట్టుకున్నాయి. చేతివృత్తుల వస్తువులు, పచ్చళ్లు, చేనేత వస్త్రాలు, సేంద్రీయ ఆహార పదార్థాలు ఒకే చోట లభించాయి. నాణ్యమైన వస్తువులు రీజనబుల్ ధరలకే దొరకడంతో మేము చాలా వస్తువులు కొనుగోలు చేశాం. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించడమే కాకుండా భక్తులకు కూడా ఇది ఎంతో ఉపయోగపడింది. రూప (బీజాపూర్)

---

# దశాబ్ద గోస తీర్చిన మహా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు

**తాడిచర్ల డేంజర్ జోన్ లో భారీ ర్యాలీ ..**

**మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..**

**ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు**

**మల్హర్ రావు, మే 30, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో దశాబ్ద కాలంగా దుమ్ము, ధూళి, బ్లాస్టింగ్ దెబ్బలతో ఇబ్బంది పడుతున్న డేంజర్ జోన్ పరిధిలోని ప్రజల కష్టాలు తీర్చేందుకు 261 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతగా శనివారం గ్రామంలోని డేంజర్ జోన్ పల్లెలలో ప్రజలు, నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతను చాటారు. అదేవిధంగా తాడిచర్ల ప్రధాన కూడలిలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా భారీ కేక్ కోసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, గ్రామ సర్పంచ్ బండి స్వామి పాల్గొని మాట్లాడుతూ డేంజర్ జోన్ పరిధిలోని ఇండ్ల సేకరణ అంశ తీవ్రతను గుర్తించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా ప్రజ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న మహా నాయకుడు శ్రీధర్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి జంపాయ నాయక్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య కాంగ్రెస్ నాయకులు కేసరపు చంద్రయ్య, దానపునేని అశోక్ రావు, సురేష్ రావు మరియు భారీ ఎత్తున మహిళలు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.



---

# రిటైర్డ్ అధికారులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన నలుగురు అధికారులను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఘనంగా సన్మానించారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అధికారులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ కుటుంబంతో సంతోషకరమైన సమయాన్ని గడపాలని ఎస్పీ సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను అందజేశారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ఉపాధి హామీ కూలీలతో కలిసి కేక్ కట్ చేసిన అజ్మీరా కిషన్ నాయక్ కూలీలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**



**కాటారం, మే 30, ప్రభాతవార్త** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శంకరం పల్లిలో శనివారం ఘనంగా జరిగాయి. శంకరం పల్లి సర్పంచ్, కాటారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అజ్మీరా కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజును పురస్కరించుకుని, మండలంలోని ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలు, శంకరంపల్లి గ్రామ ప్రజల సమక్షంలో సర్పంచ్ కిషన్ నాయక్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కూలీలకు, ప్రజలకు ఆయన చేతుల మీదుగా పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా అజ్మీరా కిషన్ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# చిగురు రాజలింగు కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ...

**బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంథని మాజీ ఎమ్మెల్యే హామీ...**



**మహదేవపూర్, మే 30, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎనకపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన చిగురు రాజలింగు కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. రాజలింగు మరణవార్త తెలుసుకున్న ఆయన నేరుగా గ్రామానికి చేరుకుని, మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజలింగు కుటుంబ సభ్యులను పుట్ట మధూకర్ వ్యక్తిగతంగా కలిసి ఓదార్చారు. అకాల మరణం చెందిన రాజలింగు జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, వారి కుటుంబానికి ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎనకపల్లి గ్రామస్తులు చిగురు రాజలింగు బంధువులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలు...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఐటి భారీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ...మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిండు నూరేళ్లు జీవించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ఇంకా మంచి ఉన్నతమైన పదవులు పొంది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, కుమారస్వామి, గ్రంథాలయ సిబ్బంది, లైబ్రేరియన్ జీ రాణి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్ల పంపిణీ.

మల్లంపల్లి, ప్రభాతవార్త:



ములుగు జిల్లా మల్లంపల్లి మండలం గుర్తురతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు మల్లంపల్లి మండలం పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర ఎండలు (46 డిగ్రీలు) మరియు వడగాలులను లెక్కచేయకుండా ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. గతంలో ఉపాధి హామీ కూలీల కోసం ప్రభుత్వం టెంట్లు ఏర్పాటు చేయడం, పనిముట్లకు డబ్బులు చెల్లించడం వంటి సౌకర్యాలు కల్పించేదని, ప్రస్తుతం ఆ సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కూలీల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి హామీ కూలీలకు తగిన సౌకర్యాలు, వైద్య సహాయం అందించాల్సిన బాధ్యత ఉందని పోరిక గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు హరిలాల్ నాయక్, ఉపసర్పంచ్ గున్నాల యాకుబ్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ఇస్లావత్ కొమ్ములు, మామిడి శ్రీనివాస్, బానోత్ రవికుమార్, ఇందల్ నాయక్, పన్య, వీరన్న, రమేష్, యాకేష్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అమాయక రైతులను రెచ్చగొడితే గుణపాఠం తప్పదు...

కాటారం మండల కాంగ్రెస్ నేతల తీవ్ర ఆరోపణలు...

**కాటారం, మే 30, ప్రభాతవార్త** కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ పుట్ట మధు చేసిన వ్యాఖ్యలపై మండల కాంగ్రెస్ పార్టీ ప్రదేశీయ నేతలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో యువజన కాంగ్రెస్, జిల్లా నాయకులు, సర్పంచ్ ఫోరమ్ ప్రతినిధులు పెద్దఎత్తున హాజరయి మండి పడ్డారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు చీమల సందీప్, ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, ఓబీసీ అధ్యక్షుడు కొట్టె ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అంగోతు సుగుణ, కాటారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కిషన్ నాయక్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు తెప్పెలా దేవేందర్ రెడ్డి, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ గేమ్స్‌తో, ఈజీ మనీ వస్తుందనేది పచ్చి అబద్ధం

**పసర ఎస్. ఐ. తాజుద్దీన్ హెచ్చరిక**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆన్‌లైన్ గేమ్స్ ఆడితే డబ్బులు వస్తాయనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఈజీ మనీ ఆశతో ఖాతాలు ఖాళీ చేసుకో వద్దని పస్రా ఎస్ఐ తాజుద్దీన్ ప్రజలను హెచ్చరించారు. సామాజిక మాధ్యమం వేదికగా ఆయన మాట్లాడుతూ, "గేమ్ ఆడండి.. లక్షలు గెలుచుకోండి" అంటూ ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వచ్చే యాడ్స్ మోసపూరితమైనవని స్పష్టం చేశారు. ప్రస్తుతం యువత, విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్‌ల వైపు ఆకర్షితులవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మోసం ఎలా జరుగుతోంది? మొదట చిన్న మొత్తంలో డబ్బులు ఇచ్చి నమ్మకం కలిగించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో డిపాజిట్ చేయించుకుని మోసం చేస్తున్నారని ఎస్ఐ వివరించారు. ఈజీ మనీ పేరుతో సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు.ఎస్.ఐ. సూచనలు:::ఓటీపీలు బ్యాంక్ వివరాలు ఎవరితోనూ షేర్ చేయవద్దు.అనుమానాస్పద లింకులు, తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దు.ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై అప్పులపాలవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి.తల్లిదండ్రులు పిల్లల ఫోన్ వాడకంపై నిఘా ఉంచాలి.సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. డబ్బు పోగొట్టుకున్న గంటలోపు ఫిర్యాదు చేస్తే వెనక్కి రాబట్టే అవకాశం ఉంటుందని తెలిపారు.లాభం చూపించి బుట్టలో వేసే వారి మాటలు నమ్మవద్దని, ములుగు జిల్లాలో సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్ఐ తాజుద్దీన్ వెల్లడించారు.

# నాపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు

**ఆర్.ఐ సుధాకర్ వివరణ**

**పోలీస్ స్టేషన్ లో పిర్యాదు**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేశానని నాపై ఓ పత్రికలో వచ్చిన కథనం అవాస్తవమని వెంకటాపూర్ ఆర్ఐ సుధాకర్ అన్నారు. శుక్రవారం నాడు శ్రీపాల్ రావు వ్యక్తి తమ భూమి రిజిస్ట్రేషన్ ఉందని తమ కార్యాలయానికి రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేను ములుగు లోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో శ్రీపాలరావు తన వద్దకు వచ్చి మాకు కొంచెం అర్జెంటు పని ఉంది వెంటనే రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చూడండి అంటూ ప్రాధేయ పడటం జరిగిందని వారి భార్యకు ఆరోగ్యం బాగాలేదని హస్పిటల్ కి త్వరగా తీసుకెళ్లాలని తెలపడంతో మానవతా దృక్పథంతో ఆలోచించి నేను వారితో కలిసి రిజిస్ట్రేషన్ సంబంధించిన భూమి వద్దకు వెళ్లి రిపోర్ట్ తీసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం అక్కడి నుండి వచ్చి రిపోర్ట్ను కార్యాలయంలో ఇవ్వడంతో వారి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగిందని పేర్కొన్నారు. ఆ తర్వాత నేను కార్యాలయ పని నిమిత్తం ములు కలెక్టరేట్కు వెళ్లడం జరిగిందని, సాయంత్రం సమయంలో మా ఉన్నత అధికారులు ఫోన్ చేసి అడిగే వరకు నా ఫోన్ కి శ్రీపాల్ రావు 6000 కొట్టాడన్న సంగతి నాకు తెలియదని అన్నారు. వెంటనే అట్టి డబ్బులను రిసెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నిజ నిజాలు తెలుసుకోకుండా ములుగు కి చెందిన ఓ విలేకరి తన పరువు భంగం కలిగేలా వార్త కథనం ప్రచురించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సదరు విలేకరి చెప్పిన పనులు చేయనందుకు శుక్రవారం నాడు తమ బంధువైన శ్రీపాలరావుతో కలిసి తనపై కావాలనే కుట్ర పన్నారని అన్నారు. దీంతో శనివారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్లో సదరు పత్రిక విలేకరి తో పాటు శ్రీ పాల్ రావు పై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.